# 3 కొత్త ఓపెన్ కాస్ట్ గనులలో డిసెంబర్ నుంచి ఉత్పత్తి ప్రారంభం

- వీకే కోల్ మైన్, రొంపేడు, గోలేటి ఓపెన్ కాస్టుల ప్రారంభానికి సన్నాహాలు
- నైనీ (ఒడిశా) నుంచి ఈ సెప్టెంబరు నుంచి బొగ్గు ఉత్పత్తి
- సింగరేణి సి అండ్ ఎండీ ఎన్ శ్రీధర్
- కొత్త గనులపై ఉన్నత స్థాయి సమీక్ష



వివరాలు మెయిన్‌లో..





మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం | 06 | జూలై | 2023 | పేజీలు : 12


# కానరాని నిబద్ధత...అంకితభావం



- పదవులే పరమావధి
- ఒకరిద్దరు మినహా మిగతా వారంతా ఆ కోవకు చెందిన వారే...
- పైగా అభివృద్ధి కోసం మారుతున్నామంటూ బిల్డప్...
- ఈసారైనా సొంత పార్టీలోనే ఉంటారా...లేదా అనేది సందేహమే..
- కొత్త పుంతలు తొక్కుతున్న జిల్లా రాజకీయాలు...



**ఖమ్మం, జూలై 5(మనం బ్యూరో) :**
కీర్తిశేషులు బోడేపూడి వెంకటేశ్వరరావు, రజబ్ ఆలీ, కుంజా బొజ్జి....సున్నం రాజయ్య....ఈ పేర్లు వింటే నిష్కల్మషమైన రాజకీయాలు చేసిన వారిగా గుర్తుకొస్తారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ఒకే పార్టీలో ఉండి ప్రజల కోసం రాజకీయాలు చేసిన వ్యక్తులు వారు. అలాంటి కోవకు చెందిన వారే సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. నిబద్ధతమైన రాజకీయాలకు వారు పెట్టింది పేరు. జిల్లాలో ఆ శకం ముగిసినట్లుగా కనిపిస్తోంది. ఇప్పుడంతా పదవుల కోసం కండువాల మారుస్తుండడంతో రాజకీయాలు కొంతపుంతలు తొక్కుతున్నాయి. పొద్దున్నే ఓ పార్టీ, మరుసటి రోజు 2లో..

## మంత్రి పువ్వాడ అధ్వర్యంలో

# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా..

- జూలై 7 నుండి సెప్టెంబర్ 23 వరకు ధరకాస్తు
- మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు..
- లైసెన్స్ ఫీజ్ ను భరించనున్న పువ్వాడ ఫౌండేషన్
- విలేకరుల సమావేశంలో మేయర్ నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ ఆర్‌టిఓ కిషన్



**ఖమ్మం, జూలై 5(మనం బ్యూరో) :**
ఖమ్మం నియోజకవర్గం ప్రజలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ను అందించనున్నట్లు మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆర్‌టిఓ కిషన్‌రావు తెలిపారు. ఈ మేరకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో వీడియోస్ కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక మీ సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18 సంవత్సరాల నిండిన వారు టూ, త్రీ, ఫోర్ వీలర్ కోసం స్లాట్ బుక్ చేసుకుని ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ను అందుకోవాలని కోరారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గ యువతను దృష్టిలో ఉంచుకుని మంత్రి పువ్వాడ వారికి ఉచితంగా లైసెన్సును అందించేందుకు పూనుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జూలై 7 నుండి సెప్టెంబర్ 23 వరకు(21వ తేదీ నుండి 23 వరకు రఘునాథపాలెం మండలం) 2లో..

## మున్సిపాల్టీలలో గ్రీనరీకై

# కార్యాచరణ ప్రణాళికలు

### – జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 5 (మనంప్రతినిధి) :**
మున్సిపాల్టీలలో గ్రీనరీ పెంచేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ మున్సిపల్ కమిషనర్లును ఆదేశించారు . బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ ఛైర్మన్లు , కమిషనర్లు , డిఈల, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హారిత హారంపై మరింత ఫోకస్ పెట్టాలని చెప్పారు . ప్రతి వార్డులో మొక్కలు నాటడంతో పాటు మొక్కలు పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు . ప్రతి చెట్టు బ్రతికేట్టు పకడ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు . హరితహారంలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసేందుకు పర్యవేక్షణ సిబ్బంది ఏర్పాటుతో పాటు మున్సిపల్ కమిషనర్లు మొక్కలు పంపిణీపై ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు . పంపిణీ చేసిన ప్రతి మొక్కకు లెక్క కరెక్టుగా ఉండాలని చెప్పారు . మొక్కలు సంరక్షణకు ముళ్ల కంచెను రక్షణగా ఏర్పాటు చేయాలని చెప్పారు . అవెన్యూ ప్లాంటేషన్లో మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు . మానవాళి మనుగడకు చెట్లు చాలా ముఖ్యమని మనం నాటే చెట్లు పెద్దగా పెరిగి వృక్షాలు కావాలని చెప్పారు . మున్సిపాల్టీలలో జరుగుతున్న పనులను నిరంతర పర్యవేక్షణ చేస్తూ వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లును ఆదేశించారు . పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన పేర్కొన్నారు . మున్సిపాల్టీలలో క్రీడా 2లో..

# పెవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ ఇప్పించండి


## డిఇఓకు టియుడబ్ల్యూజే (ఐ.జె.యు) వినతి

**ఖమ్మం, జూలై 5(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ ఇప్పించాలని కోరుతూ టి. యు. డబ్ల్యూ.జే ( ఐజేయు) జిల్లా శాఖ బుధవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించింది .సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఖమ్మం నగరం పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేసే జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా డీ.ఈ.వోకు విన్నవించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన డి.ఇ.ఓ సోమశేఖర్ శర్మ రెండు రోజుల్లో సర్క్యులర్ జారీ చేయడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు . జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన వారిలో టి. యు డబ్ల్యూ.జే (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యెగినాటి మాధవరావు ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం , జిల్లా నాయకులు కళ్యాణ్, మేడి రమేష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంగ్ల అధ్యాపకురాలు నీలం పద్మావతికి డాక్టరేట్

**ఖమ్మం, జూలై 5(మనం న్యూస్):** ఖమ్మం గాంధీ చౌక్ లోని మహిళా డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న నీలం పద్మావతికి ఇంగ్లీష్ ప్రావీణ్యంలో డాక్టరేట్ లభించింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాధా గోవింద్ విశ్వవిద్యాలయం ఈ డాక్టర్ రేట్ ను ప్రధానం చేసింది. నీలం పద్మావతి పర్ట్రాయల్ ఆఫ్ హ్యూమన్ కల్చర్ ఇన్ మెమరీస్ ఆఫ్ ఓరోహన్ పామ్ క్స్ సెలెక్టెడ్ రైటింగ్స్ అనే అంశంపై డాక్టర్ అన్షి టియోటియ పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేశారు. ఇందుకు గాను ఆమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి పద్మావతి, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.



# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా..

(మొదటి పేజీ తరువాయి)

ఈ లైసెన్స్ మేళాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ మేళా ద్వారా క్యాంపు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సద్వినియగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, చిరు వర్తక, వ్యాపారులు, నిరుద్యోగులు డ్రైవింగ్ లైసెన్స్ లు తప్పక తీసుకోవాలన్నారు. వాటికి అయ్యే లైసెన్స్ ఫీజ్ పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని డివిజన్ లోని దరఖస్తుదారుకు ఆయా డివిజన్ కార్పొరేటర్ ల అధ్వర్యంలో కేటాయించబడిన తేదీల్లో వచ్చి లైసెన్స్ కు ధరకాస్తు చేసుకోవాలన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుని మరుసటి రోజుకి స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ తేదీన జిల్లా ఆర్‌టిఏ కార్యాలయంలో ఉదయం ఫోటో దిగి, డిజిటల్ సంతకం చేసి సాయంత్రం ఆయా లేర్నర్ లైసెన్సు(ఎల్‌ఆర్) ధృవ పత్రన్ని క్యాంపు కార్యాలయంలో తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ చేయు వాహనదారుల వారికి ఆటో, కార్ ,టూవీలర్ నడిపే వారు డ్రైవింగ్ లైసెన్సులు కానీ ఇన్సూరెన్స్ లేకపోవడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ప్రయాణికులకు ప్రమాదాలు జరిగిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కనీసం వైద్యం చేయించుకునే పరిస్థితుల్లో కూడా లేని పేదలు అనేక మంది మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముందు చూపుతూ పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి చదువు సర్టిఫికెట్స్ లేకపోయినా కేవలం ఆధార్ కార్డు అడ్రస్ ప్రూఫ్ ద్వారానే వారికి లైసెన్స్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. చిరునామా కోసం ఆధార్/ ఓటర్ కార్డ్/ బ్యాంక్ పాస్ బుక్/పాస్ పోర్ట్ (ఏదైనా ఒకటి), పుట్టిన తేదీ ధృవీకరణ కోసం పదవ తరగతి ధృవ పత్రం/పాన్ కార్డు/పాస్ పోర్ట్ (ఏదైన ఒకటి) ద్వారా ఈ అవకాశాన్ని లైసెన్స్ లేని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఆర్‌టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్జెసి కష్ణ, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంవిఐ వరప్రసాద్, వీరు నాయక్ లు పాల్గొన్నారు.

# కానరాని నిబద్ధత, అంకితభావం

(మొదటి పేజీ తరువాయి)

మరో పార్టీ...ఇదీ నేటి నేతల తీరు. ప్రస్తుతం జిల్లాలో రాజకీయాలు చేస్తున్న, పదవుల్లో ఉన్న వారిలో అతికొద్ది
మంది మాత్రమే ఒకే పార్టీలో ఉన్న వారు ఉన్నారు. మిగతా వారంతా అటు, ఇటు తిరిగాడిన వారే.

ఈ 20 ఏళ్లలో జిల్లాలో ఎంపీలుగా గెలిచిన వారు రెండు, మూడు పార్టీలు మారిన వారే. రేణుకాచౌదరి తొలుత టిడిపిలో ఉన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్‌కు వచ్చారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైసిపి నుండి రాజకీయాలు ప్రారంభించారు. తర్వాత బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం ఎంపీ నామ నాగేశ్వరరావు టిడిపి నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రస్తుత బిఆర్ఎస్ అప్పటి టిఆర్ఎస్‌లో చేరి ఎంపీగా గెలుపొందారు.

ఎంఎల్ఏలుగా గెలుపొందిన వారిలో, ఓడిపోయిన వారిలో చాలా మంది రెండు, మూడు పార్టీలు మారిన వారే ఉన్నారు. సీనియర్ ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌లో గెలిచి మంత్రిగా పని చేశారు. తర్వాత ఎన్నికల్లో కొత్తగూడెం స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షమైన సిపిఐకి కేటాయించడంతో ఆయన వైసిపిలో చేరి పోటీచేసి ఓడిపోయారు. అనంతరం తిరిగి కాంగ్రెస్‌లో చేరి ఎంఎల్ఏగా గెలుపొందారు. ప్రస్తుతం ఆయన బిఆర్ఎస్‌లో ఉన్నారు. ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన జలగం వెంకట్రావ్ సత్తుపల్లిలో కాంగ్రెస్ తరుపున గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ఖమ్మంలో పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత బిఆర్ఎస్‌లో చేరి కొత్తగూడెం నుండి పోటీ చేసి గెలుపొందారు. గత ఎన్నికల్లో అదే పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయారు.

పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు కాంగ్రెస్ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. తొలిసారి పోటీ చేసి గెలుపొందారు. అనంతరం ఓడిపోయారు. తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలుపొందారు. కొద్ది రోజుల్లోనే బిఆర్ఎస్‌లో చేరారు. ఈసారి బిఆర్ఎస్ నుండి పినపాకలో పోటీ చేయనున్నారు. అక్కడ ఓడిపోయిన పాయం వెంకటేశ్వర్లు తొలుత సిపిఐ ఎంఎల్ఏగా ఉన్నారు. అనంతర కాలంలో వైసిపిలో చేరి గెలుపొందారు. ఆ తర్వాత బిఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియ టిడిపిలో పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఉన్నారు. ఇల్లందులో ఓడిపోయిన కోరం కనకయ్య కాంగ్రెస్‌లో ఎంఎల్ఏగా గెలుపొందారు. అనంతరం కాలంలో బిఆర్ఎస్‌లో చేరి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరారు.

అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు టిడిపి నుండి ఎంఎల్ఏగా గెలుపొందారు. ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఉన్నారు. ఇక్కడ ఓడిపోయిన తాటి వెంకటేశ్వర్లు బూర్గంపాడులో టిడిపి నుండి ఎంఎల్ఏగా గెలుపొందారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఆయన అశ్వారావుపేటకు వచ్చారు. వైసిపి తరుపున పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత బిఆర్ఎస్‌లో చేరారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉండి పేటలో పోటీ చేసేందుకు కసరత్తు చేసుకుంటున్నారు.

వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములు నాయక్ కాంగ్రెస్ పార్టీలో పని చేసి టికెట్ ఆశించారు. చివరి నిమిషంలో కాంగ్రెస్ వైరా సీటును మిత్రపక్షమైన సిపిఐకి కేటాయించింది. దీంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. మరుక్షణమే బిఆర్ఎస్‌లో చేరారు. ఇక్కడ ఓడిపోయిన బాణోత్ మదన్‌లాల్ తొలుత కాంగ్రెస్. తర్వాత వైసిపిలో చేరి గెలుపొందారు. మధ్యలోనే బిఆర్ఎస్‌లో చేరారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. వైరా నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఎంఎల్ఏగా బాణోత్ చంద్రావతి గెలుపొందారు. అనంతరం టిఆర్ఎస్‌లో చేరి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు కూడా ఆమె బిఆర్ఎస్ నుండి వైరా టికెట్ ఆశిస్తున్నారు.

మరో సీనియర్ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య పాలేరులో సిపిఎం నుండి ఎంఎల్ఏగా గెలుపొందారు. అనంతరం కాలంలో టిడిపిలో చేరారు. నియోజకవర్గాల పునర్విభజనతో సత్తుపల్లికి వెళ్లాల్సి వచ్చింది. అక్కడ మూడు సార్లు టిడిపి నుండి గెలుపొందారు. ఇటీవల కాలంలో ఆయన బిఆర్ఎస్‌లో చేరారు. ఈసారి బిఆర్ఎస్ నుండే పోటీ చేయనున్నారు. గతంలో సత్తుపల్లి నుండి గెలుపొందిన జలగం ప్రసాద్‌రావు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. సత్తుపల్లి, కొత్తగూడెంలో పోటీ చేసి ఓడిపోయిన పొంగులేటి సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ నుండి బిజెపికి షిఫ్ట్ అయ్యారు.

మధిరలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ తొలుత సిపిఎం నుండి రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఆయనతో పాటు బిఆర్ఎస్‌లోకి పోయారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఈసారి గెలుపు కోసం గట్టి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. మధిర నుండి టిడిపి తరుపున పోటీ చేసి ఎంఎల్ఏగా గెలుపొందిన కొండబాల కోటేశ్వరరావు అనంతరం కాలంలో బిఆర్ఎస్‌లో చేరారు.

పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి తొలిసారి పోటీ చేసి కాంగ్రెస్ నుండి విజయం సాధించారు. తర్వాత బిఆర్ఎస్‌లో చేరారు. మళ్లీ పోటీ చేసేందుకు కసరత్తు చేసుకుంటున్నారు. ఇక్కడ ఓడిపోయిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు టిడిపి హయాంలో తొమ్మిదేళ్ల పాటు మంత్రిగా పని చేశారు. టిడిపి నుండి సత్తుపల్లి, ఖమ్మం నియోజకవర్గాల్లో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో ఓడిపోయాక టిడిపిని వదిలి బిఆర్ఎస్‌లో చేరారు. ఆ సమయంలో ఆయనకు కేసీఆర్ ఎంఎల్సి పదవి ఇచ్చి మంత్రిని చేశారు. అనంతరం వచ్చిన పాలేరు ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో మంత్రిగా ఉండే పాలేరులో ఓడిపోయారు. ప్రస్తుతం తుమ్మల రాజకీయ భవితవ్యం సందిగ్ధంగా ఉంది.

ఖమ్మం నుండి రెండోసారి ఎంఎల్ఏగా గెలుపొందిన పువ్వాడ అజయ్‌కుమార్ మంత్రిగా పని చేస్తున్నారు. అత్యధిక పార్టీలు మారిన వ్యక్తిగా పువ్వాడపై విమర్శ ఉంది. కమ్యూనిస్టు కుటుంబం నుండి వచ్చిన పువ్వాడ 2014 కంటే ముందు వైసిపిలో చేరారు. తర్వాత కాంగ్రెస్ టికెట్ తెచ్చుకుని 2014లో పోటీ చేసి గెలుపొందారు. అనంతరం కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మళ్లీ 2019లో గెలుపొందారు. ఖమ్మం నగరాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న పువ్వాడ హ్యాట్రిక్ కొట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

## ఇద్దరూ ఒకే పార్టీలోనే...

భద్రాచలం, మధిర నుండి గెలుపొందిన పొదెం వీరయ్య, మల్లు భట్టి విక్రమార్క ఆది నుండి ఒకే పార్టీలోనే ఉన్నారు. కాంగ్రెస్ నుండే రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1999 పొదెం వీరయ్య ములుగు నుండి గెలుపొందారు. 2019 ఎన్నికలకు భద్రాచలం వచ్చారు. మధిర నుండి భట్టి విక్రమార్క మూడు సార్లు గెలుపొందారు. ఎంఎల్సిగా కూడా పని చేశారు. సత్తుపల్లి నుండి పోటీ చేసి ఓడిపోయిన సంభాని చంద్రశేఖర్ మాత్రం గెలిచినా, ఓడినా ఒకే పార్టీలోనే ఉన్నారు. మొత్తంగా పార్టీలు మారిన వారంతా చెప్పేది మాత్రం ఒక్కటే....నియోజకవర్గ అభివృద్ధి కోసమే కండువా మారుస్తున్నామని. ఇందులో ఎంత వాస్తవముందో ఆయా నియోజకవర్గాల ప్రజలకు తెలుసునని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశ స్వాతంత్ర్యం నాటి రాజకీయాలు మళ్లీ వికసించాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

# మున్సిపాల్టీలలో గ్రీనరీకై..

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యాలు కల్పనకు చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు . మున్సిపాల్టీలలో ఏర్పాటు చేసిన తెలంగాణకు క్రీడా ప్రాంగణాల్లో క్రీడలు ఆడేందుకు సౌకర్యాలు , క్రీడలు ఆడేందుకు అనువైన వాతావరణం కల్పించాలని చెప్పారు .వర్షాకాలంలో మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు డ్రెయిన్లు పరిశుభ్రం చేపించాలని చెప్పారు . డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకుపోయి డ్రెయిన్లు పొంగే అవకాశం ఉన్నదని , అందువల్ల ముందస్తుగా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి డ్రెయిన్లు పరిశుభ్రం చేపించాలని చెప్పారు . వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు నీటి నిల్వలుంటే సంబంధిత కమిషనర్లపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు . దోమల నిరోధానికి ఫాగింగ్ యంత్రాలను వినియోగించేందుకు మరమ్మత్తులు నిర్వహించి వినియోగంలోకి తేవాలన్నారు .మున్సిపల్ అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి అవకాశం లేదని , అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించే వారికి నోటీసులు జారీ చేయాలని చెప్పారు . మున్సిపాల్టీ పరిధిలో రహదారులు నిర్వహణ బావుండాలని , మరమ్మత్తులకు గురైన రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని చెప్పారు . మున్సిపాల్టీలలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . వైకుంఠ దామాలు , సమీకృత వెజ్ , నాన్ వెజ్ మార్కెట్లు నిర్మాణాల ప్రగతిని సమీక్షించిన ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహణకు సిద్ధం చేయాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . ఇళ్ల నుండి వెలువడే తడిని వర్మిగాను , పొడి వ్యర్థాలు విక్రయాలను చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , కొత్తగూడెం , ఇల్లందు , మణుగూరు మున్సిపల్ కమిషనర్లు రఘు , అంకుష్వలి , ఉమా మహేశ్వరావు , డిఈలు , ఏఈలు తదితర సిబ్బంది పాల్గొన్నారు .

## గుండెపోటుతో కాంగ్రెస్ యువనేత కమ్మ కోమటి మన్మధరావు మృతి





**తిరుమలాయపాలెం, జూలై 5 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కమ్మ కోమటి మన్మధరావు 56 సంవత్సరాలు మంగళవారం రాత్రి అస్వస్థకు గురి కావడంతో వెంటనే ఖమ్మంలోని ఒ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ టీ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు తిరుమలాయపాలెం జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల కార్యదర్శి కమ్మకొమ్మటి నాగేశ్వరరావు రాయల రాజా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ యాదవ సంఘం నాయకులు దొడ్డ గురవయ్య కాంగ్రెస్ నాయకులు రావూరి యాకూబ్ రావు మేకల సత్యనారాయణ చామకూరి శ్రీనివాస్ చామగురుపెద్ద వెంకన్న మాజీ సర్పంచ్ పాత బిక్షమయ్య గోకినపల్లి సుమన్ చామకూరి నరసయ్య వెంకట్ నాగేశ్వరరావు చామకూర్ శేఖర్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పప్పులు ఉపేందర్ సిపిఎంసి మండల సీనియర్ నాయకులు ఆనందరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 9న బ్రహ్మ గర్జన సభను జయప్రదం చేయండి

### బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కన్వీనర్ వనం కృష్ణవేణి



**నేలకొండపల్లి, జూలై 5(మనం న్యూస్) :** ఈనెల 9వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే మానవ హక్కుల పరిరక్షణ, అర్చకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బ్రహ్మ గర్జన సభను జయప్రదం చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్ వనం కృష్ణవేణి పిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లి పట్టణంలో జరిగిన సంఘం సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌరోహిత్యం, అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించి పేద బ్రాహ్మణులకు పెన్షన్, డబల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం చేపట్టిన బ్రహ్మగర్జన సభకు ప్రతి ఒక్క బ్రాహ్మణ కుటుంబం, కుటుంబ సమేతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రహ్మ గర్జన ఉమ్మడి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ గాయత్రి, బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఇంగువ రామకృష్ణశర్మ, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కాండూరి ఆదిత్య, సరస్వతి కుమార్, శ్రీధర్ , పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, పురాణం దివాకర్ శర్మ, నాగమూర్తి, తుంగతుర్తి కోటేశ్వరరావు, చల్లా హరనాథ్ బాబు, కాండూరి నర్సింహచార్యులు తుపురాణి మదుసూదనచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## 9న యూనిట్ ఆఫ్ మాల మొదటి వార్షికోత్సవం జయప్రదానికి విస్తృత ప్రచారం



**తిరుమలాయపాలెం, జూలై 5 ( మనం న్యూస్) :** జులై 9వ తేదీన ఖమ్మం నగరంలో జరుగు యూనిట్ ఆఫ్ మాల మొదటి వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని రఘునాథ పాలెం సుబ్లేడు హస్నాబాద్ బచ్చోడు తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశంలో యూనిట్ ఆఫ్ మాల మండల కమిటీ అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ మాట్లాడుతూ మాలల హక్కుల సాధనకై అనేక ఉద్యమాలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా ఆ మహాసభల్లో మన సంఘం ఎదుగుదలకు తొలిమెట్టుగా ఉపయోగపడుతుందని, అందరు సహకరించి మహాసభకు తండోపతండాలుగా జనం తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దామల ఉపేందర్, ఉపాధ్యక్షులు నీరుడు దేవసుందర్, పాలేరు నియోజకవర్గం కమటం లక్ష్మణ్ ,రఘునాధపాలెం సర్పంచ్ నీరుడు భాగ్యమ్మ, లక్ష్మీ నరసయ్య మెట్టు ఆంజనేయులు మహేందర్ పల్లి నాగేశ్వరరావు కామల్ల వీరయ్య మెట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నమ్ముకున్న ప్రజల కోసం..

### భారీ వర్షంలోనూ ఆగని కందాళ చేయూత కార్యక్రమం





**కూసుమంచి ,జూలై 5 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలంలో పలు గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 40 కుటుంబాలను భారీ వర్షంలోనూ కందాళ విజయమ్మ ,పరామర్శించి 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. కూసుమంచి మండలం గట్టుసింగారం రెడ్డెబోయిన లచ్చమ్మ ,మల్లేపల్లి ముంగి శ్రీనివాసరావు ,జక్కేపల్లి కాలని గంట చిన్న వీరయ్య ,జక్కేపల్లి ఏనుగు లక్ష్మమ్మ ,పెరికసింగారం వీసం లక్ష్మయ్య, సండ్ర లక్ష్మీ,ఓర్సు వీరయ్య, చేకూరి మంగయ్య, రాజుపేట మిట్టకొాలు ధర్మయ్య , ఈశ్వరమాధారం సోమిరెడ్డి కోటి రెడ్డి, నందిరెడ్డి రాములమ్మ ,మంగలి తండా బాణోత్ భద్రమ్మ ,పాలేరు పూసులూరు కాంతమ్మ, కందుల రాంబాయమ్మ, గోపే దర్గయ్య , జుజ్జులరావుపేట పడిశాల భిక్షం, నవిలే సత్యవతి ,నాయకన్ గూడెం షేక్ లాల్ భీ, కుర్రా వీరలక్ష్మీ,జంపాల సత్యమ్మ,నల్లనాగుల కనకాచారి,సునిత,బాలిన బక్కమ్మ ,మల్లాయిగూడెం దాసరి భద్రమ్మ, జవ్వాజి ధనమ్మ ,బూరెన్ గుట్ట తండా మూడు బద్దు నాయక్ ,నర్సింహులగూడెం గుమ్మడెల్లి వెంకమ్మ ,ఎర్రగడ్డ తండా బాణోత్ సక్కమ్మ, భూక్యా లక్ష్మీ , గైగోళ్ళపల్లి గంగరబోయిన రాజేష్, లాల్ సింగ్ తండా బాధావత్ వాల్కి , హట్యా తండా బాధావత్ మంగీలాల్(7నెలలు బాబు), బోడియా తండా భూక్యా లక్ష్మన్ , చౌటపల్లి కొవ్వూరి సత్తిరెడ్డి , కిష్టాపురం ఇర్రి రంగయ్య ,చేగొమ్మ కిన్నెర మల్సూర్, టేకుమట్ల పెంటమ్మ,గిరిబోయిన పద్మ, రాంపూడి లింగయ్య ,ధర్మ తండా భూక్యా మంగ్యా , కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి, మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ 40 కుటుంబాల సభ్యులకు 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా ,ఎంపీపీ ,శ్రీనివాసరావు, జడ్పిటిసి ఇంటూరి బేబీ శేఖర్ , డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, అన్ని గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు ,ముఖ్య నేతలు మొత్తం పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై పోరుకు సిద్ధం

### 10 న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, జూలై 5(మనం న్యూస్) :** మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై తెలంగాణ రైతు సంఘం పోరుకు సిద్ధమైంది. ఈ నెల 10వ తేదీన స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వేలాదిమంది రైతులతో ధర్నా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగా బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారం చేపడితే లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వాగ్దానం ఐదేళ్లు గడుస్తున్న అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. అకాల వర్షంతో తడిసి నష్టపోయిన పరిహారాన్ని అందిస్తామని చెప్పి నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ధరణి సమస్యలతో రైతాంగం తమ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదన్నారు. స్థానిక మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించి ఆరు నెలలు దాటిన యాజమాన్యం వారు బిల్లులు చెల్లించకపోవడంతో వ్యవసాయ పెట్టుబడులకు చేతిలో డబ్బులు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు రుణమాఫీ అమలు చేయాలని, అర్హులైన రైతులందరికీ పాస్ పుస్తకాలు అందించాలని, కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులను అరికట్టాలని, యాంత్రికరణలో భాగంగా ట్రాక్టర్లు అనుబంధ పరికరాలు, స్ప్రేయర్లు సబ్సిడీపై అందించాలని, సమగ్ర పంటల బీమా పథకం రైతు వారీగా సర్వే నెంబర్ల వారీగా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి చేపట్టిన ధర్నా విజయవంతం కోసం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, సహాయ కార్యదర్శి రాయల రవి, ఆలగడప అంజయ్య, మారుతి కొండలరావు, సిరికొండ నాగేశ్వరరావు, శీలం అప్పారావు, బండి రామ్మూర్తి, తేజవతి కిరణ్, దుగ్గి నరసింహారావు, దండా సైదారావు, చావా రామయ్య, తెల్లమేకలు శేషుబాబు, ఎస్.కె మహిముద్, అమరనేని బిక్షం పాల్గొన్నారు.

## ఘనంగా రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఖమ్మం రూరల్, జూలై 5(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మారెమ్మ గుడి ఆలయ సమీపంలో రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆర్.కె రెడ్డి ఫంక్షన్ హాల్ నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీచరణ్‌రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ పరిధిలో ముఖ్య కార్యకర్తల నడువు ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పాలేరు గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగిరేందికే కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం జడ్పిటిసి బెల్లం శ్రీను జిల్లా నాయకులు ఎర్రబోలు శ్రీనివాస్ వెంకట్ నారాయణ బోడ వెంకన్న కిరణ్. హరినాథ్ భూక్యా సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# నేటి నుండి పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె



**వైరా, జులై 05(మనం న్యూస్ ) :** వైరా మండలం కనకగిరి సిరిపురం గ్రామంలో పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో దాదాపు 50 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారు వీరిలో పారిశుద్ధ్యం కార్మికులు స్లీపర్లు పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రిషన్ డ్రైవర్లు కారో బార్లు బిల్లు కలెక్టర్స్ వివిధ కేటగిరీలో విధులు నిర్వహిస్తున్నారు వీరందరూ పేద బలహీన వర్గాలకు చెందినవారు గ్రామాల్లో చెత్తాచెదారం మానవుల జంతువుల మలం కుళ్లిపోయిన శవాల తొలగింపు మురికి కాలువలను శుభ్రం చేస్తూ నిత్యం మలినాలతో సజీవనం చేస్తున్నారు భారత రాజ్యాంగం పారిశుద్ధ్యం పనులు చేస్తున్న వారికి ప్రభుత్వాలు ఉపాధి కల్పించాలని స్థిరమైన వేతనాలు ఇవ్వాలని చెబుతున్నప్పటికీ ఆ బాధ్యతనుండి ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయి, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకువచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టింది ఈవిధ రకాల కేటగిరి ను రద్దుచేసి కలం పట్టిన కార్బోర్ బిల్ కలెక్టర్లు ఆత్మగౌరాన్ని దెబ్బతీసింది సిబ్బంది నైపుణ్యం లేని పనులు చేయించడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. బిజెపి ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో అటాహసంగా కార్యక్రమాలను ప్రారంభించి ఫోటోలకు ఫోజులిస్తూ వాటి యాడ్స్ కొరకు వేలకోట్ల ప్రజాధనాన్ని వృధా చేసింది బీజేపీ రెండోసారి అధికారులకు వచ్చిన తర్వాత కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను దూకుడుగా ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్మేస్తుంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసింది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఇట్స్ టర్మ్ డైలీ వేచి తదితర రకాల పేర్లతో ఉపాధి పొందుతున్న కార్మికుల శ్రమను అధ్యక్షంగా దోచుకుంటుంది కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదు పేదవాళ్ల కన్నీళ్లు తుడవాల్సిన చేతులతో అరాకొరగా ఉన్న విద్య వైద్యం తదితర సబ్సిడీ రద్దు చేసింది అన్నదాతలకు కనీసం మద్దతు ధర నిర్మించడం లేదు డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు ఆకాశానందుతున్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వం తీరు మరింత దారుణంగా ఉంది పంచాయతీ కార్మికులతో తమకు సంబంధం లేదంటూ వివక్ష చూపుతుంది పంచాయతీలకు జనాభాను బట్టి బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని పంచాయతీరాజ్ కొత్త చట్టాన్ని రూపొందిస్తామని గ్రామపంచాయతీ వ్యవస్థను పట్టించడం చేస్తామని వేతనాలు పెంచి వారికి ప్రత్యేకమైన ఉద్యోగ భద్రత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు వాగ్దానం తప్ప ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు జీవో నెంబర్ 60 ప్రకారం నిర్మించిన వేతనాలు వర్తింపజేయట్లేదు అందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో జులై ఆరు నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు టి వెంకటేశ్వర్లు టి తిరుపతిరావు టి మహేష్ ఎస్ కె నాగులు మీరా ఎస్ కే కాజావలి తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిసి డిఏఓను కలిసిన పెద్దగోపతి యూత్ అధ్యక్షులు ఊటుకూరి రంజిత్



**కొణిజర్ల, జులై 05(మనం న్యూస్ ):** ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ కాలేజీ పిల్లలు ఖమ్మం రావాలంటే రోజుకి వంద రూపాయలు చార్జీలు అవుతున్నాయి. తల్లిదండ్రులు తెచ్చిన కష్టార్జితంతో పట్టణం వచ్చి కాలేజీలో చదువుకోటానికి ఇబ్బంది పడుతుండగా పెద్దగోపతి ,కోమట్ల గూడెం, అనంతరం, చిన్నగోపతి విద్యార్థులు కాలేజీకి వెళ్లాలంటే ఇబ్బంది పడుతుండగా ముఖ్యంగా పెద్దగోపతి గ్రామపంచాయతీలో ఉన్న కాలేజీ పిల్లలు సుమారుగా, ఖమ్మం రావాలంటే రోజుకి వంద రూపాయలు చార్జీలు అవుతున్నాయి అని చెప్పి మా యందు దయుంచి ఖమ్మం నుండి కోమట్లగూడెం వచ్చే బస్సు ఏపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో భానుతేజ, సాయి, సల్మాను, వీరబాబు, చందు, సుమంతు, మహేష్, శ్రీరాము, మణికంఠ, సందీపు, చరణ్, నితిన్, శృతి, అజయ్, లోకేష్ మరియు కాలేజీ పిల్లలు పాల్గొన్నారు

## జన్నారంలో సామూహిక అక్షరాభ్యాసం



**ఏన్కూరు, జూలై 5(మనం న్యూస్):** మండల పరిధిలోని జన్నారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో 11 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటమ్మ, గ్రామ సర్పంచ్ ధరావత్ పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూజారి గోపాలకృష్ణ వేదమంత్రాల నడుమ సరస్వతి పూజ నిర్వహించారు. చిన్నారులతో పలకపై ఓం సరస్వతీ నమః అని రాసి అక్షరాభ్యాసం చేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ పద్మ, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, పాఠశాల హెచ్ఎం ఫ్రాన్సిస్, అంగన్వాడి టీచర్ సరస్వతి, హెల్పర్ రత్నకుమారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎమ్ల ధర్నా

**మధిర,జులై 5(మనం న్యూస్):** రాష్ట్రంలో ఎన్హెచ్ఎమ్లో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్లను బేషరతుగా రెగ్యులర్ చేయాలని జులై 10, 11 తారీఖులలో 48 గంటల పాటు నిరవధిక సమ్మె, జులై 10న కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని దెందుకూరు పీహెచ్సీ వైద్యాధికారికి ఏఎన్ఎమ్లు సమ్మె నోటీసును అందచేశారు. రెగ్యులర్ చేసేంత వరకు, తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఆందోళన చేస్తామని తెలిపారు.



## ఘనంగా రాంబాబు యాదవ్ జన్మదిన వేడుకలు

**వైరా రూరల్, జూలై 5(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ బిఆర్టి ఓ అధ్యక్షులు రాంబాబు యాదవ్ పుట్టినరోజు పురస్కరించుకొని వెరా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాల యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శేషగిరి యాదవ్, ఎక్కిరాల ప్రభాకర్, జి నరేష్, జి రామారావు, వి వెంకయ్య, ఎస్కె సమద్నియా తదితర గోపాల్ మిత్రులు పాల్గొన్నారు.

## ఫేస్, బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తొలగించాలి

### ఆరోగ్య శాఖ ఉద్యోగుల నిరసన



**మధిర,జూలై 5(మనం న్యూస్):** వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంక్షేమ మర్చిపోయి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన అనేక రకాలైన కార్యక్రమాలతో తీవ్ర పనివృత్తిడితో సతమతం అవుతున్న ఉద్యోగులకు ఫీల్డ్ స్టాఫ్ కి బయోమెట్రిక్ ఫేస్ యాప్ ద్వారా హాజరు అనేది ఒక హేమమైన చర్య అని టిఆర్ఎస్ కెవి -హెచ్1 యూనియన్ తరపున అన్ని పీహెచ్సీ ల నందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రకాలైనటువంటి హాజరు వల్ల ఉద్యోగి తీవ్ర ఒత్తిడికి గురికాడమే కాక అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది అని పేర్కొన్నారు. భారతదేశం ఆరోగ్య సూచీలలో తెలంగాణ ఆరోగ్యశాఖ ఉన్నత స్థానంలో ఉందని, ఇది ఉద్యోగులు రాత్రంతా పగలనకా కష్టపడి శ్రమించి పనిచేస్తే వచ్చిన ఫలితమేనని తెలిపారు. ఫేస్ బయోమెట్రిక్ ఆప్ హాజరు అనేది ఉద్యోగి మానసికంగా తీవ్రవత్తిడికి గురిచేస్తుందని, ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వ ఉన్నతాధికారాలను వెంటనే వెనుకకు తీసుకోవాలని ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్ 1 యూనియన్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలోమాటూరుపేట, దెందుకూరు పీహెచ్సీల సిబ్బంది ఈ కార్యక్రమంలో హెచ్ 1 యూనియన్ నాయకులు విజయ్ కుమారి, సుబ్బలక్ష్మి, కొండయ్య ,సందీప్ , శివ, కిరణ్ భాస్కరరావు, పుతిలి భాయ్ రాజేశ్వరి, భారతి, నరేందర్, అరుణ, శ్రీనివాస్ అనూష, కౌసల్య, లీల, జయమ్మ , వై లక్ష్మి శైలజ నాగమణి ,విన్నీలా, ఐశ్వర్య ,అలేఖ్య ,శోభ ,సరస్వతి మొదలైన వారు పాల్గొన్నారు.

## కుక్కలకు ఉచితంగా టీకాలు

**ఏన్కూరు, జూలై 5(మనం న్యూస్):** ప్రపంచ జూనోసిస్ రోజు సందర్భంగా నేడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి జి.సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో మండల ప్రజలు తమ పెంపుడు కుక్కలను స్థానిక పశు వైద్యశాలకు తీసుకువచ్చి పిచ్చి రాకుండా ఆంటీ రేబిస్ టీకాలు చేయించుకోవాలని ఆయన కోరారు.

## అన్నదానం



**మధిర, జులై 5 (మనం న్యూస్):** మధిర మెయిన్ రోడ్ లో శ్రీ సిద్ధి వినాయక దేవాలయం నందు దాత పూజారి రవి శాస్త్రి దంపతులు వారి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు, దేవాలయ పూజారి రవి శాస్త్రి, దేవాలయ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు విరిగిపోయిన విద్యుత్ స్తంభం



**కారేపల్లి రూరల్, జూలై5 (మనం న్యూస్) :** గాలివానకు విద్యుత్ స్తంభం విరిగిపోయిన సంఘటన మంగళవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలో గిద్ద వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. దీంతో ఆయా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది ఉదయం హుటాహుటిన విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులు చేయడంతో సాయంత్రానికి విద్యుత్ సరఫరా గ్రామాలకు చేరింది.

## పార్లమెంటరీ, అసెంబ్లీ ఇన్చార్జిలకు సన్మానం



**మధిర, జూలై 5(మనం న్యూస్):** ఖమ్మం పార్లమెంటరీ మరియు అసెంబ్లీలకు యువజన కాంగ్రెస్ ఇన్చార్జులుగా శ్రీనివాస్ మరియు సంపత్ నియామకమై బుధవారం ఖమ్మం డిసిసి భవన్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా స్థాయి యూత్ జోడో బూత్ జోడో సమావేశానికి హాజరై నూతనంగా ఇన్చార్జిలుగా విచ్చేసిన పార్లమెంటరీ మరియు అసెంబ్లీ ఇన్చార్జిలకు జిల్లా యువజన అధ్యక్షుడుయడ్లపల్లి సంతోష్ ,అసెంబ్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇతూమాటి నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ,కన్నెపొంగు బాలు, చింతకాని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ ను నిర్దేశించేది విద్యార్థులే

## సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



**కల్లూరు, జూలై 05( మనం న్యూస్) :** భావితరాల భవిష్యత్తుకు, దేశ అభివృద్ధికి దిశ, నిర్దేశాలు విద్యార్థులేనని, ఉన్నతమైన ఆలోచనలతో అత్యున్నత విలువలతో కూడిన విద్యనభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలకు బాసటగా నిలవాలని, మీ జీవితాలలో వెలుగులు నింపుకోవాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గురువారం కల్లూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ హానోక్ సత్తుపల్లి నియోజకవర్గంలోని 5 మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, మంచినీళ్ల బాటిల్ పెన్నులతో కూడిన కిట్టును విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. గతంలో విద్యను అభ్యసించడానికి సరైన వసతులు లేక ఇబ్బందులతో చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించిన ఎందరో మహానుభావులున్నారని, ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యకు పెద్దపీట వేస్తూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకుంటుందని విద్యార్థులు కేవలం విద్య పైనే దృష్టి పెట్టి తమ భవిష్యత్తును చక్కదిద్దుకునే పనిపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సిఐ హానోక్ ను అభినందించారు. బ్యాగులు విద్యార్థులకు ఉచితమే అయినప్పటికీ వాటిని సమకూర్చడానికి సి ఐ హానోక్ తీసుకున్న చొరవ ఎంత కష్టమైందో గ్రహించినప్పుడే వాటి విలువ తెలుస్తుందని అన్నారు. విద్యార్థులు చదువును ఆయుధంగా చేసుకొని సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాంక్షించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ హానోక్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలను నిర్వహించడానికి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదర్శమని, నియోజకవర్గ ప్రజలపై ఆయన తీసుకుంటున్న శ్రద్దే ఈ కార్యక్రమంకు పురికొల్పిందని కితాబిచ్చారు. మనం చేసే కార్యక్రమాలతో కొంతమందిలోనైనా సేవా దృక్పథాన్ని ప్రోత్సహించాలనేది నా లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు, రైతు సమన్వయ మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఏసీపి రామాంజనేయులు, సీఐ కరుణాకర్, ఐదు మండలాల పోలీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారితే విమర్శలు చెయ్యాలా....?

## ఎమ్మెల్యే సండ్రను విమర్శిస్తే సహించం
## త్వరలో ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు
## మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్



**సత్తుపల్లిటౌన్ , జూలై 5 (మనం న్యూస్ ) :** సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పై లేనిపోని నిందలు, ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడిమహేష్ మాట్లాడుతూ... ముువ్వ విజయబాబు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో 15 సంవత్సరాలుగా ఉన్నారని, నేడు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళిన తర్వాత యమ్ఎల్ఏ సండ్ర గురించి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. రామచంద్రాపురం గ్రామంలో ఎస్టి, ఎస్సీ కేసులు, గ్రామంలో అంతర్గతంగా జరిగిన సంఘటనలు అని వాటిని ఎమ్మెల్యేకి ఆపాదించడం ఎంతవరకు సబవు అని ప్రశ్నించారు. ఖమ్మంలో జరిగిన జనగర్జన సభకు లంకపల్లి గ్రామం నుంచి వెళ్లిన వారి చేపల చెరువులలో విషం కలిపారు అని చెప్పటం హాస్యాస్పదమని, దమ్ముంటే పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాలని, నీటి పరీక్షలు ప్రజల సమక్షంలో చేయించాలని డిమాండ్ చేశారు. కొరకప్పు రామారావు ద్వారా నీతి మాలిన రాజకీయాలకు పాల్పడుతున్నారని, చిల్లర రాజకీయాలు చేయవద్దని సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తే ప్రజలు తెలివి తక్కువ వారు కాదని అన్నారు. దేశంలో మత విద్వేషాలు లేని రాష్ట్రం ఒక్క తెలంగాణ అని, కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఒక్క మత ఘర్షణ జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని కులాలకు మతాలకు సమాన హక్కులు, సౌకర్యాలు, వారి యొక్క పండగలను కూడా జరిపే సంస్కృతి మన కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్రం అవలంబిస్తుందని అలాంటిది సత్తుపల్లి నియోజకవర్గంలో మత ఘర్షణలు జరుగుతున్నాయని ప్రచారం చేయటం చాలా బాధాకరమని అన్నారు. పింఛన్ పెంపుదల, 2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలుచేసి అప్పుడు మీరు మాట్లాడాలని డిమాండ్ చేశారు. మీ నాటకాలను, జిముక్కులను తెలంగాణ ప్రాంత ప్రజలు అందులో ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నమ్మరని ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రఫీ, కార్యదర్శి అంకమరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, యువజన సంఘ అధ్యక్షులు వల్లభనేని పవన్, మున్సిపల్ కౌన్సిలర్లు నరసింహారావు, ఆనందరావు, మధు, మరికంటి శ్రీను, నరుకుళ్ళ శ్రీను, పర్వతనేని వేణు, కంటె అప్పారావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**కల్లూరు టౌన్, జూలై 5(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జులై 6 నుండి జరిగే గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా నాయకులు కే పుల్లారావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి గ్రామపంచాయతీ కార్మికులు శ్రమ దోపి డికి గురవుతున్నారని, చాలీచాలని వేతనాలతో కుటుంబాల్ని ఈ డుస్తున్నారని ,కనీస వేతనాలు 19500 అమలు చేయాలని, కారోబార్లను బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని ,ఈఎస్ఐ పిఎఫ్ చౌకర్యాలు కల్పించాలని, ప్రమాదంలో మరణించిన ,కార్మికురాలి కార్మికుడి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ,పని భద్రత కల్పించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని , గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మిక ,ఉద్యోగ సంఘాలు ,ప్రజా సంఘాలు పంచాయతీ కార్మికులకు మద్దతు ఇవ్వాలని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ఊడల కృష్ణయ్య ,ఎస్ డి వజీర్మియా, లక్కినేని ప్రవీణ్ కుమార్, చింతపల్లి శ్రీను ,కే వెంకటయ్య, కే సుధాకర్ ,రావూరు లక్ష్మి, మోదుగు సీతమ్మ ,వేల్పుల కృష్ణవేణి ,సంగపు వెంకటమ్మ, అజ్మీరా రాంబాబు ,నల్లగట్ల వెంకటేశ్వర్లు ,యశోద తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక



**కల్లూరు జులై 05 (మనం న్యూస్ ):** మండలంలోని బుధవారం క్రీడ పాఠశాలల మండల స్థాయి ఎంపిక నిర్వహించడం జరిగింది. మండలం నుంచి 4వ తరగతి బాలురు 04,బాలికలు ఒకరు.5వ తరగతి నుండి బాలురు 12 మంది,బాలికలు 10మంది పోటీల ఎంపిక లో పాల్గొనడం జరిగింది. మొత్తం 27 మంది బాలబాలికలు పోటీ పడటం జరిగింది. తొమ్మిది రకాల క్రీడా అంశాలతో పోటీలు జరిగాయి.అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 9 నుంచి 14 వ తారీకు వరకు జరుగు జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు.ఎంపికలు మండల విద్యాశాఖ కల్లూరు మండలం వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల విద్యాశాఖ అధికారి ఎం దామోదర ప్రసాద్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏ రమేష్ , పాఠశాల వ్యాయామ దర్శకులు తప్పెట లక్ష్మీ నరసయ్య , పి .వి .వి .సత్యనారాయణ రెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు కే విజయ్ కుమారి. కే రాధాకృష్ణ. రజిత .దుర్గారావు .పీ.వీ రాఘవయ్య క్రీడాకారులకు పోటీలు నిర్వహించి అర్హత సాధించినటువంటి వారిని జిల్లా స్థాయికి పంపటానికి సిద్ధం చేయడం జరుగుతుంది. కల్లూరు మండల విద్యాశాఖ అధికారి . ఏ ఎన్.దామోదర ప్రసాద్, తోపుడు బండి ఫౌండేషన్ చైర్మన్ ఎస్.కె సాధిక్ ఆలీ క్రీడాకారులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయడమైనది. ఈ పోటీలు నిర్వహించినటువంటి స్థలము ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు క్రీడా ప్రాంగణము నందు వివరాల కొరకు 9440 669 401 సంప్రదించగలరు.

# ఎంపీడీవోకి సమ్మె నోటీస్ అందజేత



**మధిర,జూలై5(మనం న్యూస్):** గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మధిర మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీవో కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించాలని, పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ ను 19,000గా చెల్లించాలని, కారు బార్ బిల్ కలెక్టర్లను సహాయ, కార్యదర్శులుగా నియమించాలని జీవో నెంబర్ 60 ని సవరించాలని విధినిర్వహణలో సిబ్బంది మరణిస్తే 10 లక్షల రూపాయలు చెల్లించాలని తదితర 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును స్థానిక ఎంపీడీవో ,ఈవోఆర్డి లకు అందజేశారు.కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే గురువారం నుండి నిర్వేదిక సమ్మెలోకి వెళ్తామని ఇప్పటికే తమ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అయినా పరిష్కారం కాకపోవడంతో గురువారం నుండి మధిర మండలంలో పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ పడకంటి మురళి, పంచాయతీ కార్మికులు రామకృష్ణారెడ్డి, చింతల శేషగిరిరావు, రాజుపాలెం, పుల్లయ్య, అల్లా బక్షి, విక్రం, తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతుల కళ్ళల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం..



**అన్నపురెడ్డిపల్లి, జూలై 05 (మనం న్యూస్):** పోడు రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాటిబుచ్చన్నగూడెం గ్రామంలో 72, తొట్టి పంపు గ్రామంలో 113, పెంట్లం గ్రామంలో 170 పోడు పట్టాలు, వెంకటాపురం గ్రామంలో 37 గిరిజనులకు పోడుపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోడు పట్టాలు ఇచ్చి గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. పోడు హక్కుపత్రాలతో పాటు, రైతుబంధు, రైతు బీమా వర్తింపు, పోడు హక్కుపత్రాలకు బ్యాంకులలో కూడా పంట రుణాలు తీసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత, జడ్పిటిసి భారతి లావణ్య.వైస్ ఎంపీపీ మావిళ్ళపల్లి రామారావు, గుంపిన సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, హలో ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు తహసిల్దార్ భద్రకాళి, ఎంపీడీవో అన్నపూర్ణ పంచాయతీ కార్యదర్శి బాలజీ సర్పంచ్ సడియం తిరుపతయ్య వీరబోయిన వెంకటేశ్వర్లు వీరబోయిన ప్సారావు తాటి సూర్యంతాటి ఎర్రమనాయుడు ౹ంజంద్రశేర రావుతదితరులు పాలొన్నారు

# మండలంలో ముమ్మరంగా కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర...

## కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న శ్రీవాణి



**కరకగూడెం జులై 5 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలో కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర కొనసాగుతోంది. ఇంటింటి ప్రచారంలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ప్రకార్డులను పంచుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే, గిరిజనులకు పోడు భూముల పట్టాలు ,ప్రతినెలా వృద్ధులకు, వికలాంగులకు పించన్ 4000/-రూ సొంత స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షల సాయం,రైతులకు 2 లక్షల రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం యువతి, యువకుల కోసం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు గిట్టబాటు ధర,ఆడపడుచులకు 500/-కే గ్యాస్ సిలిండర్, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం, భూమి ఉన్న రైతు తో పాటు కౌలు రైతుకు సంవత్సరానికి 15000 రూపాయలు,ప్రతి ఎకరాకు సాగునీరు,ధరణి పోర్టల్ రద్దుచేసి, సరికొత్త రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం అని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కృత సమస్యలపై కదం తొక్కిన పెన్షనర్లు

## భారీ నిరసన ప్రదర్శన, ధర్నా



**నేలకొండపల్లి, జూలై 4(మనం న్యూస్) :** అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్లు కదం తొక్కారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు చేతబట్టి నేలకొండపల్లి పట్టణంలో భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్టిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపీచంద్, నెల్లూరి వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పెరిగిన ధరలతో ప్రభుత్వాలు ఇస్తున్న పెన్షన్ ఏమాత్రం సరిపోక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించాలని, ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ చెల్లించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కమ్యూటేషన్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్, గ్రాట్యుటీ, కరువుభత్యం ఏరియర్స్, పిఆర్సి ఏరియర్స్ గత ప్రభుత్వాలు చెల్లించినట్లు వాయిదాలలో కాకుండా ఏక మొత్తంలో నెలలోపే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ స్కీమ్ క్రింద అన్ని కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందించాలని, రెండు లక్షల గరిష్ట పరిమితిని ఎత్తివేసి ఆయా జబ్బులకు ఎంత ఖర్చైతే అంత ప్రభుత్వమే భరించాలని, ఉద్యోగులు పెన్షనర్ల నుండి కాంట్రిబ్యూషన్ వసూలు లేకుండా చూడాలన్నారు. 2018 వేతన స్కేల్ల గడువు జూన్ 30తో ముగుస్తున్నందున 2023 వేతన సవరణ కమిషన్ ని నవరించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, వెంకట్ రామారావు, శివరాం ప్రసాద్, పాలేరు డివిజన్ అధ్యక్షులు ఏటుకూరి రామారావు, గౌరవాధ్యక్షులు వల్లంచెట్ల భాస్కరరావు, కార్యదర్శి సిహెచ్ భాస్కర్ రెడ్డి, డివిజన్ నాయకులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, మానుకొండ దుర్గారావు, దాసరి స్వామినాథం, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, పుసులూరి భాస్కర్ రావు, తోటరామయ్య, ఏలూరి సురేష్, చావా వీరశేఖరరావు, ఏలూరి హనుమంతరావు, నామవరపు పిచ్చయ్య, నున్న జనార్ధన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సంఘం మండల నాయకులు కళ్యాణ సుదర్శన్ రావు, రంగారావు సంఘీభావం తెలియజేశారు.

# అభివృద్ధి అనేది టిఆర్ఎస్ తోనే సాధ్యం

## ఓర్వలేకే విపక్షాల ఆరోపణలు

## ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు



**మణుగూరు, జూలై 5 (మనం న్యూస్) :** కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు బుధవారం శంకుస్థాపన చేశారు. సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి మణికంఠ నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎస్డిఎఫ్ నిధులతో సుమారు కోటి 20 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. శంకుస్థాపన అనంతరం రేగా కాంతారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో నే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. గ్రామాలలో ఒకప్పుడు మట్టి రోడ్లు ఉండేవి ఇప్పుడు ప్రతి గల్లీకి బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం వేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలనే దే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**బూర్గంపహాడ్ జులై 5 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఓ నిరుపేద కుటుంబానికి సహాయనిధి చెక్కును సీనియర్ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ ప్రోత్సాహం తో భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య సహకారంతో బుధవారం సదురు భాధితులకు సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్టీయూసీ రాష్ట్ర విభాగ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సాయి మందిరానికి 3,21,116/- విరాళం



**భద్రాచలం,జూలై 5( మనం న్యూస్):** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయానికి భారీ విరాళం అందింది. సాయిబాబా వారి ఆలయంలో శాశ్వత అన్నదానానికి కీర్తిశేషులు అబ్బినేని రామచంద్రా రావు, అనసూయ జ్ఞాపకార్థం, పొట్లూరి వెంకటేశ్వర ప్రసాద్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన వడ్లమూడి సింధు, వినయ్ కుమార్ దంపతులు ఉద్యోగరీత్యా అమెరికాలో ఉంటున్న వీరు మూడు లక్షల ఇరవై ఒక్క వెయ్యి రూపాయలను ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తికి అందించారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ ఆలయ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గతంలో వీరు అందించిన 7,80,000కి గాను ఇప్పుడు ఇచ్చిన విరాళం కూడా కలిపి ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో మూడవ గురువారం జరుగు అన్నదాన కార్యక్రమానికి దీనిపై వచ్చు బ్యాంకు వడ్డీని వినియోగించాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కష్టాలను ఎదుర్కొన్నపుడే విజయాలు

## అమెరికాలో ఎంఎస్ అడ్మిషన్ పొందిన విద్యార్థికి కలెక్టర్ అభినందన

**ఖమ్మం, జూలై 5(మనం బ్యూరో) :** జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. అమెరికా లోని ఓహియో యూనివర్సిటీ లో ఎంఎస్ అడ్మిషన్ పొందిన కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురానికి చెందిన నాగళ్ల శివను టిటిడిసి సమావేశ మందిరంలో కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నతనంలోనే అమ్మను కోల్పోయిన శివ, మరో పెళ్లితో నాన్న దూరం కావడంతో శివ, అతని చెల్లి ఉమ బాధ్యతను వృద్ధాప్యంలో ఉన్న తాతా, అమ్మమ్మలు తీసుకోగా, వారు 2019 లో కరోనా తో కాలం చేశారన్నారు. సామినేని ఫౌండేషన్, తానా ఫౌండేషన్ సహకారంతో రవి సామినేని చేయూత ఇచ్చి, ధైర్యం చెప్పగా, శివ అమెరికా లో ఎంఎస్ స్థాయికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం నగర పాలక సంస్థ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఎన్నారై ఫౌండేషన్ బాధ్యులు బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, వాసిరెడ్డి అర్జున్ రావు, బత్తుల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# మాజీ సైనికులకు ఇంటి పన్నులు చెల్లింపుల్లో మినహాయింపు

## – జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 5 (మనంప్రతినిధి) :** మాజీ సైనికులకు ఇంటి పన్నులు చెల్లింపుల్లో మినహాయింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా సైనిక బోర్డు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాల్టీ , గ్రామ పంచాయతీల పరిధిలో నివసిస్తున్న మాజీ సైనికులకు , అదేవిధంగా విధి నిర్వహణలో ఉన్న సైనికులకు ఇంటి పన్నులు చెల్లింపుల్లో మినహాయింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ , మున్సిపల్ కమిషనర్లుకు సూచించారు . కేటిపిఎస్ , బిటిపిఎస్ , బిపిఎల్ , సింగరేణి , గురుకుల పాఠశాలలలు తదితర ప్రైవేట్ సంస్థల్లో మాజీ సైనికులకు సెక్యూరిటీ గార్డులుగా నియమించడానికి ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్లు అమలు చేయు విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు . రెండు పడక గదుల ఇళ్లు అలాగే గృహాలక్ష్మి పథకంలో మాజీ సైనికులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రత్యేక జాబ్ మేళా నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధికల్పనాధికారికి సూచించారు . మాజీ సైకులకు సొసైటి ఏర్పాటు చేసేందుకు జాబితా సిద్ధం చేయాలని జిల్లా సైనిక అధికారికి సూచించారు . అసోషియేషన్ కార్యాలయం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని మాజీ సైనికులు చేసిన విజ్ఞాపనకు స్పందించిన కలెక్టర్ స్థల సేకరణ చేయాలని డిఆర్వోకు సూచించారు . ఇంటి పన్నుల్లో మినహాయింపు పొంది అమలు కానీ మాజీ సైనికుల జాబితాను పన్నులు మినహాయింపు కొరకు రాష్ట్ర పురపాలక శాఖ కమిషనరు సిఫారసు చేయుటకు జాబితాను అందచేయాలని చెప్పారు . బ్యాంకుల్లో ఉద్యోగం చేసేందుకు గన్స్ అవసరం ఉన్నదని , గన్ లైసెన్సులు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీరామ్ , కమిటి సభ్యులు డిపిఓ రమాకాంత్ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , డిపిఆర్డీఓ శ్రీనివాస్ , జిల్లా ఉపాధికల్పనాధికారి విజేత , కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ రఘు , డిఆర్డీఏ ఏఓ శ్రీనివాసరావు , తిప్పన సిద్దులు , పల్లబోతు సాయిబాబు , అసోషియేషన్ బాద్యులు నాగేశ్వరావు , దాంగే పాల్గొన్నారు

# పదవులను త్యాగంచేసి అటవీ హక్కుల చట్టాన్ని సాధించింది కమ్యూనిస్టులే

## – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 5 (మనంప్రతినిధి) :** క్యాబినెట్ పదవులు ఇస్తాం ప్రభుత్వంలో చేరండని అప్పటి యుపిఏ ప్రభుత్వం ఆహ్వానం పలికినా మాకు పదవులొద్దు అటవీ హక్కుల చట్టం, గ్రామీణ ఉపాది హామీ చట్టం కావాలని తమ పదవులను త్యాగం చేసి పేదల ఈ చట్టాలను సాధించిపెట్టిందని కమ్యూనిస్టులేనని, ఈ చట్టానికి లోబడే రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాల పంపిణీ ప్రక్రియ చేపట్టిందనే విషయాన్ని గొప్పలు చెప్పుకునే నాయకులు తెలుసుకోవాలని సిపిఐ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో బుధవారం జరిగిన పోడుసాగుదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టులు పోడు భూములపై హక్కులకోసం పోరాడుతోందని, కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే పేదోడి చేతిలో భూమే ఉండేదికాదన్నారు. గడిచిన పదేళ్ళలో ఎన్నో నిర్భందాలు ఎదుర్కొని, ప్రతిఘటన ఉద్యమాలు కొనసాగిస్తూ భూమిని కాపాడుకుంటూ వస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేస్తున్న 1.60ఎకరాలకు హక్కు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేన్నారు. శిఖం భూములు, కోర్టు కేసులు సాకుగా చూపుతూ రెండు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాల జారీని నిరాకరిస్తున్నారని, గిరిజన, గిరిజనేత పేదలను భూముల నుంచి దూరం చేసే చర్యలు మానుకొని దరఖాస్తుదారులందరికి పట్టాలు జారీ చేయాలని కోరారు. పలు కారణాలతో నిలిచిపోయిన దరఖాస్తులతోపాటు ఎజెన్సీలో స్థిరపడి అనాదిగా పోడు సాగుచేసుకుంటున్న గిరిజనేతర పేదలు, గ్రామీణ వృత్తిదారులకు పట్టాలు మంజూరు చేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తిశుద్దిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. పోడు సమస్యను జిల్లా అటవీ, రెవిన్యూ, ఐటిడిఏ అధికారుల దృష్టికి తీసుకెళతామని సానుకూలంగా స్పందించని పక్షంలో పోడు పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. మావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాటూరి రాము, పోడు సాగుదారులు ఈసం కన్నయ్య, కుంజా రాందాస్, పెద్దనారాయణ, పర్సా పట్టాభి, బొమ్మల సురేష్, గొగ్గెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 5 (మనంప్రతినిధి):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల దీక్షా శిబిరాన్ని కొత్తగూడెం ఎంఎల్ఏ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించారు.కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వనమాకు కార్మికులు, తమకు న్యాయమైన కోర్కెలు తీర్చాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులకు అన్ని విధాల సహకరిస్తానని అవసరమైతే సింగరేణి వాళ్ళతో కూడా మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ దీక్షా శిబిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి ,టీబీజీకేఎస్ కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం స్కూల్స్ పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలి

## –మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 5 (మనంప్రతినిధి) :** జిల్లాలో నడుస్తున్న ఉర్దూ మీడియం స్కూల్స్ పై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అద్యక్షులు ఎండీ యాకూబ్ పాషా అన్నారు. బుధవారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ, జిల్లాలో ఇల్లందు,కొత్తగూడెం,పాత పాల్వంచలలో ఉర్దూ మీడియం మూడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు గత కొన్నేళ్ళుగా నడుస్తున్నాయని, ఈ పాఠశాలల్లో నేటి వరకు ప్రాదమికోన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చెయ్యలేదని దీని కారణంగా ఉర్దూ మీడియంలో విద్యనభ్యసించిన విద్యార్థులు తెలుగు మీడియం,ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చేరుతున్నారని అన్నారు. ఉర్దూ మీడియం పాఠశాలలో పుస్తకాలు కూడా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సరఫరా చేయటం లేదన్నారు. సగానికి పైగా ఉర్దూ మీడియం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉర్దూ మీడియం స్కూల్స్ లో గల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ నాయకులు హుస్సేన్ ఖాన్, పాల్గొన్నారు.

# నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నియామకం



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 5 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కోర్టు జూన్ రెండో తేదీ 2022న ఏర్పాటు చేయ ుబడింది. అంతకుముందు ఐదవవ అదనపు జిల్లా జడ్జి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమింపబడిన పోసాని రాధాకృష్ణమూర్తి నూతనంగా ఏర్పడిన ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ కోర్టుకు ఇన్చార్జిగా ఇప్పటివరకు పని చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముగ్గురు సీనియర్ న్యాయవాదులను నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పోసాని రాధాకృష్ణమూర్తిని నియమించారు. రాధాకృష్ణమూర్తి గురించి పాఠకులకు విదితమే. ఫోక్సో కోర్టుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సీనియర్ న్యాయవాది వెలగల నాగిరెడ్డిని నియమించారు. వెలగల నాగిరెడ్డి 1983లో ప్రముఖ సీనియర్ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీ నారాయణ వద్ద జూనియర్ గా పనిచేశారు. మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సీనియర్ న్యాయవాది రావి విజయకుమార్ ను నియమించారు. రావి విజయ్ కుమార్ ప్రముఖ సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్ బాబు వద్ద జూనియర్ గా పనిచేశారు.

# తెలంగాణలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

## – బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 5 (మనంప్రతినిధి):** తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని బిజెపి గెలుపును ఎవరూ ఆపలేరని, భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అధ్యక్షతన కొత్త గూడెం క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని , అదేవిధంగా బిజెపి తెలంగాణ ఎలక్షన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలియచేసారు. మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణలో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసిన ఏకైక వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని, అదేవిధంగా బిజెపి పార్టీని కార్యకర్తలను జోష్ తీసుకొచ్చి పార్టీని ముందుకు తీసుకుపోయిన వ్యక్తిగా ఈనాడు తెలంగాణలో సంజయ్ కుమార్ సారథ్యంలో అధికార పార్టీని గడగడలాడించి ముందుకు తీసుకెళ్లిన నాయకుడు బండి సంజయ్ కుమార్ అని తెలిపారు. కేంద్రంలో బండి సంజయ్ కుమార్ కు పార్టీకి వారి సేవలను గుర్తించి సెంట్రల్ మినిస్టర్ గా అవకాశం ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నుండి విన్నవించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు ఈ జిల్లా ప్రజలు గెలిపించినప్పటికీ ఆ పార్టీ నుండి వెళ్లిపోయి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, రాబోయే కాలంలో ఆ పార్టీని నమ్మి ఓటేస్తే మళ్లీ బిఆర్ఎస్ పార్టీలో చేరటం ఖాయమని తెలియపరిచారు. ఏది ఏమైనా తెలంగాణలో కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని కోనేరు చిన్ని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నుండి స్వాగతిస్తు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎర్రం రాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లా సోమ సుందర్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ లు గోపికృష్ణ గౌడ్ ఖీ. నరేంద్రబాబు, శ్రీనివాసరావు, బిక్షపతి,ముస్కు శ్రీనివాస్ రెడ్డి, భూక్య ప్రసాద్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్, పిల్లి రాజేశ్వరరావు,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు జోగు ప్రదీప్, పైడి పాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, గుమలాపురం సత్యనారాయణ, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్రప్రసాద్, ఓ బి సి ప్రధాన కార్యదర్శి వల్లేపు సాయిరాం, జట్టంగి కృష్ణ, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు హరిహరన్ యాదవ్ పాల్గొన్నారు.

## పేరు గొప్ప.. ఊరు దిబ్బ.. మణుగూరు హై స్కూల్ పరిస్థితి దారుణం

### మధ్యాహ్న భోజన సమయంలో తాగు నీటి కోసం రోడ్డు దాటుతున్న విద్యార్థులు

### నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తారప్రసాద్



**మణుగూరు, జూలై 5 (మనం న్యూస్) :** పినపాక నియోజక వర్గం లోనే విద్యార్థుల సంఖ్య పరంగా ముందు వరుసలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస సౌకర్యాలు ,అవసరాలు కల్పించడంలో, విద్యా బుద్ధులు నేర్పటంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తారప్రసాద్ పేర్కొన్నారు. విద్యా బుద్ధులు నేర్పటం, సౌకర్యాలు కల్పించడంలో చిట్ట చివర నిలుస్తుందని విమర్శించారు. వివిధ దిన పత్రికలలో వచ్చిన విద్యార్థుల నీటి కష్టాలు శీర్షిక ను ఆధారంగా చేసుకుని, నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక సేవకుడు తార ప్రసాద్ పాఠశాల హెడ్ మాస్టర్ పటేల్ లక్ష్మీ నారాయణని, విద్యార్థులను కలిసి వివరాలు తీసుకున్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా, మణుగూరు హై స్కూల్ నందు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. నైట్ వాచ్ మెన్ పోస్ట్ మంజూరీ ఉన్నప్పటికీ,ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, పోస్ట్ భర్తీ చేయక పోవడం వలన పాఠశాల శాశ్వత ఆస్తులు అపహరణకు గురౌతువున్నాయి. ప్రభుత్వ హై స్కూల్ నందు, పి. జీ. హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ తెలుగు, బయోలాజికల్ సైన్స్, పిజికల్ సైన్స్, గణితం, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ప్రభుత్వ హై స్కూల్ నకు వచ్చే నెలవారీ కరెంట్ బిల్ 10000/- నుండి 15000/- మధ్య దారుణమని క్లాస్ రూం లకు వేసిన తాళాలను, సాయంత్రం సమయంలో ఆట కోసం వచ్చే కొంతమంది ఆకతాయి యువకులు పగలకొడుతు వున్నారని తెలిపారు. మరుగుదొడ్లను అశుభ్రంగా చేసి బాత్రూమ్ టైల్స్, పంపులు పగలగొట్టి రాక్షస ఆనందం పొందుతూ వున్నారు. పై సమస్యల పరిష్కారం గురించి పాఠశాల హెడ్ మాస్టర్ ని వివరణ అడగగా స్కూల్ నందు వాచ్ మెన్ పోస్ట్ ఖాళీగా ఉండటం వలన, పాఠశాల లో ఉన్న విలువైన వస్తువులు దొంగలించబడుతూ ఉన్నాయని, అందులో భాగంగా, రెండు సబ్ మెర్శబుల్ మోటార్లు , ఫ్యాన్లు, పెయింట్ డబ్బాలు, విద్యార్థిని విద్యార్థుల క్రీడా సామాగ్రి దొంగలింప బడిందని తెలిపారు. మన ఊరు మన బడి క్రింద విడుదలైన 29 లక్షల రూపాయలు పూర్తిగా అర్థం పర్థం లేకుండా పనులు సాగాయని, నాణ్యతకు తిలోదాకాలు ఇచ్చి పనులు చేశారని అర్థం అవుతుంది. ఇన్ని లక్షలు ఖర్చు చేసినప్పటికీ, విద్యార్థిని విద్యార్థులకు దాహం వేస్తే నీరు అందించలేని దుర్బర పరిస్థితులలో ఉంది. సమస్యలు పరిష్కారం చేయక పోతే, పాఠశాల ముందు దీక్ష చేయడానికి సిద్ధం అని తారప్రసాద్ తెలిపారు.

## జూలై 9 న జరిగే టీచర్స్ విద్యా సదస్సును జయప్రదం చేయండి



**పినపాక, జులై 05(మనం న్యూస్ ):** జూలై 9న భద్రాచలం ఐటీడీఏ టీచర్స్ విద్యా సదస్సును జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు కోరారు. బుధవారం పినపాక మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో పాఠశాలలో టీఎస్ యుటియఫ్ పినపాక మండల అధ్యక్షుడు జి. కిరణ్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడుతూఐటీడీఏ ఉపాధ్యాయుల, స్కూల్స్, సిఆర్టిల సమస్యలను తక్షణమే పరిష్కరించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ఐటీడీయే భద్రాచలం గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, కన్వర్టెడ్ స్కూల్స్ లలో పోస్టులు మంజూరు చేసి నూతన నియామకాలు చేయాలని, మధ్యంతర భృతి ప్రకటించి జూలై 1 నుండి పీఆర్సీని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న టీచర్స్ ను రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు మినిమం బేసిక్ పే తో రెగ్యులర్ గా జీతాలు ఇవ్వాలని, అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం నూతనంగా ప్రవేపెట్టిన ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ లో చేరి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని కోరారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోయే విద్యా సదస్సును అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.రాము , టీఎస్ యుటిఎఫ్ వోట్ పత్రిక జిల్లా కన్వీనర్, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు కారం సీతారామయ్య, మీరా హుస్సేన్, ఐటీడియే సబ్ కమిటీ సభ్యులు వీరాస్వామి, టీఎస్ యుటిఎఫ్ పినపాక మండల ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్ రావు, ట్రెజరర్ కాంత రావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయండి : టిఎస్ యూటిఎఫ్



**మణుగూరు, జూలై 5 (మనం న్యూస్) :** ఐటీడీఏ ఉపాధ్యాయుల, స్కూల్స్, సిఆర్టిల సమస్యలను తక్షణమే పరిష్కరించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణుగూరు మండల పరిధిలోని ఏ జి హెచ్ ఎస్ మణుగూరు ఆశ్రమ పాఠశాలలో టీఎస్ యుటియఫ్ మణుగూరు మండల అధ్యక్షుడు ఎస్.కె. మీరా హుస్సేన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు పాల్గొని మాట్లాడుతూ తక్షణమే ఐటీడీయే భద్రాచలం గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, కన్వర్టెడ్ స్కూల్స్ లలో పోస్టులు మంజూరు చేసి నూతన నియామకాలు చేయాలని, మధ్యంతర భృతి ప్రకటించి జూలై 1 నుండి పీఆర్సీని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న టీచర్స్ ను రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు మినిమం బేసిక్ పే తో రెగ్యులర్ గా జీతాలు ఇవ్వాలి, అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం నూతనంగా ప్రవేపెట్టిన ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ లో చేరి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశం లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రాము , టీఎస్ యుటిఎఫ్ వివో టి టి పత్రిక జిల్లా కన్వీనర్, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కారం సీతారామయ్య, ఐటీడియే సబ్ కమిటీ సభ్యులు వీరాస్వామి, టీఎస్ యుటిఎఫ్ పినపాక మండల ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్ రావు, ట్రెజరర్ కాంత రావు, టి డబ్ల్యూ సబ్ కమిటీ సభ్యులు బి.వీరాస్వామి, మణుగూరు ట్రెజరీ ఎమ్. ఇంద్ర సేనారెడ్డి,ఉపాధ్యక్షురాలు తోట విజయలక్ష్మి మండల కార్యదర్శి నిట్ట రాంబాబు ఏ జి హెచ్ ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు కే.మహాలక్ష్మి, ఉపాధ్యాయులు భూక్యా తార, జి. శ్రీనివాస పినపాక సిఆర్టీలు సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించాలి




**బూర్గంపహాడ్, జూలై 5 (మనం న్యూస్) :** పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు డి.పొన్నంచంద్ ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పంపిణీ సంస్థ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసే సరుకులపై దారిద్రయ్య రేఖకు దిగివనున్న పేద ప్రజలు ఆధారపడి బతుకుతున్నారు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు అధిక ధరలు అదుపు చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలు నిత్యం ఉపయోగించే సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా నేపథ్యంలో సామాన్య ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం కనీసం 9 రకాల నిత్యవసర సరుకులు సరఫరా చేసేదని కానీ ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది అని అన్నారు దీంతో పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేషన్ షాపుల ద్వారా ఒక్కొక్కరికి 10 కేజీల చొప్పున సన్న బియ్యం అందించాలన్నారు. ప్రజలు నెత్తిన భారం తగ్గించేందుకు కేరళ ప్రభుత్వం తరహాలో 21 రకాల నిత్యవసర వస్తువును ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసి పేద ప్రజలను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు డి.పొన్నంచంద్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పువ్వులతో రేగాకు స్వాగతం



**బూర్గంపహాడ్, జూలై 5 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రేగాకు జన నీరాజనం పలికారు. చేతుల పల్లకి కట్టి సభ వరకు బిఆర్ఎస్ నాయకులు మోసుకుని వెళ్లారు. పలువురు పోడు రైతులు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు. మహిళలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పలువురు ప్రజా ప్రతినిధులు ఆడి పాడి సందడి చేశారు.

## బూర్గంపహాడ్ కు నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్

**బూర్గంపహాడ్, జూలై 5 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండలం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్బర్ బాబు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వి. ముత్తయ్య నియమితులయ్యారు.

## టెన్త్ రివెరిఫికేషన్‌లో 10 జీపీఏ సాధించిన శ్రీ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని

### కరస్పాండెంట్ సాంబశివరెడ్డి



**మణుగూరు, జూలై 5 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని గుట్టమల్లారం లో గల శ్రీవిజ్ఞాన్ స్కూల్ కు రివెరిఫికేషన్ లో 10 జిపిఏ సాధించిన విద్యార్థిని గంగిశెట్టి. బిందు 202-23 సంవత్సరం పదవ తరగతి రివెరిఫికేషన్ ఫలితాలలో 10/10 సాధించటం పట్ల శ్రీవిజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం, ఉపధ్యాయులు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు వరుసగా గత రెండు సంవత్సరాలు నుండి 10/10 సాధించటం మా ఉపాధ్యాయుల నిబద్దత కు, విద్యార్థుల పై తాము చూపిస్తున్న వ్యక్తి గత శ్రద్ధ కు ఈ ఫలితాలే నిదర్శనం అని కరెస్పాండంట్ సాంబశివరెడ్డి తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థిని బిందు ను స్కూల్ డైరెక్టర్స్ పోట్ల. సురేష్, శశికిరణ్ అభినందించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ ఆవరణలో విద్యార్థులు టపాసులు కాల్చి సంతోషాన్ని వ్యక్తంచేశారు.

## పిహెచ్‌సికి జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు అవార్డు..



**కరకగూడెం, జులై 5 (మనం న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏప్రిల్ 5టజి, 6టజి నాడు జరిగినటువంటి సెంట్రల్ టీం ఎక్స్టర్నల్ అసెస్మెంట్ లో అత్యుత్తమ ప్రతిభ ప్రమాణాలు కనబరిచి జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు అవార్డు ఎంపిక అవ్వడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి కారం మాది తెలిపారు.ఈ సందర్భంగా స్టాఫ్ అందరిని అభినందిస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అందిస్తున్న ఉత్తమ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ప్రజలకు అందిస్తున్న సేవలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సేవ చేస్తున్న వైద్య సిబ్బందిని అభినందిస్తున్నానని ఈ అవార్డు రావడం మా పైన మరింత బాధ్యత పెంచిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెకు సహకరించాలి

**భద్రాచలం ,జూలై 5 (మనం న్యూస్ ) :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కనీస వేతనం అమలు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ,పంచాయతీ కార్మికుల వివిధ సమస్యల పరిష్కారం కోసం గురువారం నుండి పంచాయతీ కార్మిక సిబ్బంది సమ్మె వెళ్తున్నారని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్స్ ఏఐటీయూసీ, సీఐటీయూ తెలిపాయి. పంచాయతీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని భద్రాద్రి పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి.



## కాసాని అయిలయ్యకు ఎంఎల్ఏ వనమా పరామర్శ

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 5 (మనంప్రతినిధి) :** సిపిఎం సీనియర్ నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్యకు గత కొద్ది రోజుల క్రితం బైక్ ప్రమాదం జరిగిందని తెలిసి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బుధవారం సుజాతనగర్ లోని ఆయన స్వగృహానికి వెళ్లి కాసాని ఐలయ్యని పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వనమా వెంట వనమా రాఘవేందర్, నాయకులు కాసుల వెంకట్, రజాక్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం తులసి రెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ పెద్ద మల్ల నరేంద్ర ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ( సంపు) ఎంపీటీసీ మూడు గణేష్, సర్పంచ్ రాందాస్, శివాలయం కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి మరియు సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెల్ఫేర్ అధికారి సాయికృష్ణకు జిఎం అభినందన

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 5 (మనంప్రతినిధి) :** కార్పొరేట్ కమ్యూనికేషన్ సెల్ కొ-ఆర్డినేటర్ గా పని చేస్తూ ఇటీవల జరిగిన సంక్షేమ అధికారుల నియామకాల కోసం నిర్వహించిన పరీక్షలో సంక్షేమ అధికారిగా అర్హత సాధించి ఆర్జి-3 ఏరియా కి నియమితులై పదోన్నతిపై వెళుతున్న పి సాయికృష్ణతో పాటు ఇతర ఏరియాలకు నియమితులై వెళ్తున్న నూతన సంక్షేమ అధికారులను జనరల్ మేనేజర్(పర్సనల్) కె బసవయ్య అభినంధించారు, సింగరేణి కార్పొరేట్ జిఎం, పర్సనల్(వెల్ఫేర్ అండ్ ఆర్సి) ఛాంబర్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో బసవయ్య మాట్లాడుతూ, అంకిత భావముతో పని చేస్తూ వృత్తి పరంగా ఉన్నత స్థానానికి ఎదగాలని అభినంధించారు. అదే విధముగా పర్సనల్ డిపార్ట్మెంట్ నందు పని సీనియర్ ఆసిస్టంట్ గా పని చేస్తూ భూపాలపల్లి ఏరియా కి బదిలీపై వెళ్తున్న నవతని కూడా అభినంధించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పర్సనల్ కే.బసవయ్యతో పాటు ఏజిఎం పర్సనల్ శ్రీనివాస్, డివై.పిఎం గట్టు స్వామి, సంక్షేమ అధికారి సాయి కృష్ణ మరియు పర్సనల్(వెల్ఫేర్) డిపార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ఈడి బల్బులే వాడదాం.. కరెంటు ఆదా చేదాం: సర్పంచ్

**మధిర,జూలై5(మనం న్యూస్):** ఎల్ఈడి బల్బుల వాడకంతో విద్యుత్తు ఆదా చేయవచ్చని మాటూరుపేట సర్పంచ్ రావూరి శివనాగకుమారి పేర్కొన్నారు. విద్యు త్ శాఖ సహకారంతో మాటూరు పేట గ్రామంలో ఎల్ఈడీ బల్బుల వాడకంపై అవగాహన కల్పించారు. గ్రామ దీపిక దురిశాల కళ్యాణి ఏర్పాటు చేసిన ఎల్ఈడీ బల్బుల క్యాంపులో సర్పంచ్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన బల్బులకు 3 సంవత్సరాల వారంటీ ఉంటుందని తెలిపారు. నెలలోని క్యాటగిరీ-1 కింద ఉన్న కరెంట్ బిల్లు తీసుకొని వచ్చి రూ.125 చెల్లించి 5 ఎల్ఈడీ బల్బులను తీసుకెళ్లాల్సిందిగా సూచిం చారు. అదేవిధంగా పనిచేస్తున్న పాత ఎర్రబల్బులను మీ ఇంట్లో ఉన్నట్లయితే ఒక్కొక్క బల్బుకు రూ.10 చొప్పున అందిస్తామని సూచన చేశారు. కావున గ్రామంలో ప్రతి ఒక్కరూ విద్యుత్ శాఖ ఏర్పాటుచేసిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.



# ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం

### సాదారణ కాన్పు... తల్లి, బిడ్డలు క్షేమం
### 8 వ కాన్పు.. మొత్తం 10 మంది పిల్లలు

**భద్రాచలం, జూలై 5( మనం న్యూస్) :** భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. చతిస్గడ్ రాష్ట్రం లోని బీజాపూర్ జిల్లా, బట్టిగూడెం గ్రామానికి చెందిన పొజ్జ అనే గిరిజన మహిళ కాన్పు కోసం ఈనెల 2 వ తేదీన భద్రాచలం ఏరియా వైద్యశాలలో చేరింది. పరీక్షించిన వైద్యులు కాన్పు కు సమయం ఉండడంతో మహిళను ఆసుపత్రిలో ఉంచి చికిత్సను అందించారు. బుధవారం నెప్పులు రావడంతో వైద్యులు సుఖ ప్రసవంకు ప్రయత్నం చేశారు. ముగ్గురు పిల్లలు జన్మించారని, ముగ్గురు క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కాగా పొజ్జ కు ఇది 8 వ కాన్పు కావడం విశేషం. ఇంతకు ముందు కాన్పు లలో జన్మించిన 7 గురు పిల్లలు కూడా క్షేమంగానే ఉన్నారు. బుధవారం జరిగిన 8 వ కాన్పు లో ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్లకు జన్మనిచ్చింది. దీంతో పొజ్జ ఆమె భర్త దేవా కు మొత్తం 5 గురు మగపిల్లలు,5 గురు ఆడపిల్లలు ఉన్నారు.



## జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 5 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు విద్య, వైద్యం, ఉపాధి ఈ మూడు రంగాలు సంవృద్ధిగా ప్రజలకు అందుబాటులో ఉంటే ప్రజల జీవన విధానం ఎంతో మెరుగుగా ఉంటుందని, తద్వారా ఆ ప్రాంతం ఎంతో బాగుంటుంది అనే ఉద్దేశంతో గత సంవత్సరంన్నర కాలం క్రితం కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతంలో జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఈ మూడు రంగాల్లో చేయూతనందిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పాల్వంచ పట్టణంలో గత సంవత్సరం రెజీనా కార్మెలి కాన్వెంట్ స్కూల్ నందు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి పాల్వంచ పట్టణ మండల ప్రజలకు 4 వేల మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినారు. ఈ సంవత్సరం కేటీపీఎస్ కాలనీలో నందు కేటీపీఎస్ ఉద్యోగులకు, ఆర్టీషన్స్ కు, ఇంజనీర్స్ కు, మీడియా వారికి మరొక మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి 3వేల500 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ రెండు హెల్త్ క్యాంపులలో పాల్వంచ పట్టణంలో, మండలంలో ఉన్నటువంటి అందరికీ వైద్య పరీక్షలు అందలేదనే ఉద్దేశంతో పాల్వంచ పట్టణ, మండలాలలో గడప గడపకు వైద్యం అందాలనే ఉద్దేశంతో జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా పాల్వంచ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో మొబైల్ హెల్త్ క్లీనిక్ ద్వారా వివిధ రకాల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎక్స్రే టెక్నీషియన్స్, ఫార్మసిస్టులతో వారి గ్రామంలో వారి వద్దకే వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి కావలసినటువంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈరోజు పాల్వంచ పట్టణంలోని నెహ్రూనగర్, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, తెలంగాణ నగర్ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నెహ్రూ నగర్ లోని రాతి చెరువు కట్ట ప్రక్కన హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క హెల్త్ క్యాంపుకు సుమారు 300 మంది వరకు వచ్చి వివిధ రకాల వైద్య సేవలు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పిట్టల సంపత్ కుమార్, సంగ్లోత్ రంజిత్, జూపల్లి దుర్గాప్రసాద్,కాల్వ ప్రసాద్, జంగం వినోద్, యాదాల ఆనందరావు, గద్దం విజయ్, కొట్టే రవి పాల్గొన్నారు.








## కాంగ్రెస్ మండల అధ్యక్షుడి వ్యవహార శైలి పై అసంతృప్తి

### మార్చాలని నాయకుల డిమాండ్

**తిరుమలాయపాలెం, జూలై 5(మనం న్యూస్ న్యూస్) :** మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ జూలకంటి సాగర్ రెడ్డి, పోట్ల కిరణ్, ఎంపిటిసి బానోతు పాపా నాయక్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని, కొందరి నాయకులు వల్ల పార్టీ దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షులు అందర్నీ కలుపుకొని పోవటం లేదని ఖమ్మంలో జరిగిన బహిరంగ సభకు మాకు ఎలాంటి సమాచారం లేదని ఎప్పటినుండో కాంగ్రెస్ ఎదుగుదల కోసం పార్టీలో ఎన్ని అవంతరాలు వచ్చినా ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీని వదలలేదని వారన్నారు. జిల్లా అధ్యక్షులు వెంటనే స్పందించి మండలంలో నూతన కమిటీలు వేసి మండల అధ్యక్షుడు ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తి నాగేశ్వరావు కిసాన్ మండల అధ్యక్షులు భాజ సత్యనారాయణ బచ్చోడు ఎంపీటీసీ బానోత్ పాపా నాయక్ ఎన్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ బచ్చోడు కాంగ్రెస్ నాయకులు వెన్నబోయిన రమణ జల్లేపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న నాయకులు బత్తుల రమేష్ దేవేందర్ శంకర్ పాలేరు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడమర్తి రవి కాంగ్రెస్ నాయకులు రాము ఎన్ హనుమంతు శ్రీను ఉపేందర్ నగేష్ శ్రీకాంత్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సేవలు ప్రారంభం

## ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కృషితో డయాలసిస్ రోడుల కళ్లల్లో ఆనందం

## తొలి డయాలసిస్ సేవలందుకున్న రోగికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ

**ఇల్లందు, జూలై 05 (మనం న్యూస్):** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి నందు బుధవారం డయాలసిస్ సేవలు ప్రారంభమయ్యాయి. ఇల్లందు ఎంఎల్ఏ బాణోత్ హరిప్రియ నాయక్ కృషితో ఇల్లందు పుర ప్రజలకు ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. బుధవారం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటి డయాలసిస్ సేవలు అందుకున్న కటకం దయాకర్ రావును మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరామర్శించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నాటి కల నేటి ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ నాయక్ కృషి వల్ల నెరవేరిందన్నారు. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో అందే డయాలసిస్ సెంటర్ సేవలను బాధితులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, అంకే పాక



నవీన్ కుమార్, బారాస నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఎర్ర ఈశ్వర్ , ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలు సవరించాలి

## గిరిజనేతరులకు భూమి హక్కు కల్పించాలి

**ఇల్లందు, జూలై 05 (మనం న్యూస్):** ఏజెన్సీ చట్టాలను సవరించాలని, తరతరాలుగా ఈ ప్రాంతంలో నివశిస్తున్న గిరిజనేతరులకు భూమి హక్కు కల్పించాలని డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు పేర్కొనానరు. ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొమరారం పోలవరం మర్రిగూడెం మాణిక్యారం ముత్తారపు కట్ట, ఇల్లందు మండల పరిధిలోని ఏజెన్సీ గిరిజనేతర ప్రజలందరూ కొమరారంలో డిసిసిబి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ అధ్యక్షతన సుమారు 200మంది గిరిజనేతరులతో ఏజెన్సీలో ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన చర్చించారు . భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో ప్రతి పౌరుడు భారతదేశంలో ఎక్కడైనా జీవించవచ్చు కానీ ఏజెన్సీలో ఏజెన్సీ చట్టాల వలన జీవించే హక్కు లేదని దీనిపై వివిధ పద్ధతులలో ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని మాట్లాడిన వక్తలు తెలియజేశారు. అనంతరం డి సి సి బి జిల్లా డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి గిరిజనుల హక్కులకు భంగం కలగని విధంగా చట్టాలను సవరించి గిరిజనేతరులకు భూమిపైన ఇంటిపైన ఆర్థిక వనరుల పైన ఇతర వనరులపై హక్కు కల్పించాల్సిందిగా కోరారు. అలాగే వివిధ రూపాలలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. 10న సోమవారం కొమరారం సెంటర్లో ప్రదర్శన తీయాలని




మండల కేంద్రంలో జనరల్ బాడీ జరిపి వివిధ పార్టీల నాయకులతో మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని వివిధ అంశాలపై సమావేశం లో తీర్మానించారు. అలాగే 18 మందితో ఒక కమిటీని ఎన్నుకొని వారితో సమాధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సమావేశంలో మంచ రమేష్, పోలబోయిన నాగేశ్వరరావు, మోడెం వెంకన్న, శ్రీరామ్ కోటయ్య, జూకంటి గాంధీ, సీతాఫల చార్లీ, గుడిపల్లి సుధాకర్, పెద్ద చారి, తుడుం బాబు, బుర్ర రాఘవులు, కోడి పాపారావు, డాక్టర్ అన్వర్, కోడి శ్రీరాములు, బండారి సత్యం, చెన్నూరి శ్రీనివాస్, వర్రె లింగన్న, కోడి మల్లయ్య,చందా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

– ఇంటిపైన వాలుతున్న విద్యుత్ తీగలు
– వర్షాకాలంలో పొంచియున్న ప్రమాదం

**ఇల్లందు, జూలై 05 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని జగదంబ సెంటర్ 8వ వార్డులో ఒక ఇంటిపై కరెంటు తీగలు వాలి పడుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చెవిటోళ్ల ముందు శంఖం ఊదినట్లే అవుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఏలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఆ గృహ యజమానులు కరెంట్ ఆఫీస్ సెంటర్ లోని ట్రాన్స్కో ఆఫీసుకు వెళ్లి అధికారికి విన్నవించుకోగా.అయితే అక్కడ పోల్ వేయాలని చెప్పారు. దీనికి సంబంధించి డబ్బులు కట్టాలని చెప్పి యాజమానులు ఓ ఉచిత సలహా ఇచ్చి పని అయిపోయినట్లుగా వ్యవహరిస్తున్నారు. సదర్ ఇంటి యజమాని మార్చి 2023 లో బ్యాంకు డిడి తీసి ఆఫీసులో అప్పగించారు. యజమాని పరిస్థితి ఎలా ఉందంటే కుంట వదిలేసి మొద్దు ఎత్తుకుంటే ఎలాంటి కష్టం ఉంటదో అలానే ఉంది. కరెంటు లైన్ మెన్ లకు చెప్పినా ఉపయోగం లేకపోవడంతో ట్రాన్స్కో వారికి తెలియపరిస్తే ఓ కరెంటు పోలు సొమ్ము వసూలు చేశారే తప్ప పట్టించుకోవడం లేదు. డిడి తీసిన దగ్గర నుండి నాలుగు నెలలు దాటినప్పటికీ అధికారులు అక్కడ పోల్ వేయలేదు. 20 సార్లు ఆఫీస్ చుట్టూ



తిరిగినా అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప వారి మత్తు వదలడం లేదని ఆక్రోషం వెళ్లగకుతున్నాడు. అసలే ఇది వానకాలం సీజన్. గాలి దుమారం వస్తే ఆ తీగలు రోడ్డు మీద పడి ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని తెలిసినా స్పందించకపోవడం దురదృష్టకరం. అసలే వర్షాలు పడుతున్నాయి పొరపాటున కరెంటు తీగల వలన ఎవరికైనా నష్టం కలిగితే దీనికి పూర్తి బాధ్యత ఇల్లందు విద్యుత్ శాఖ అధికారులు యంత్రాంగం బాధ్యత వహించాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి పోల్ వేసి ప్రమాదం జరగకుండా చూడాలని స్థానికులతో పాటు ఇంటి యజమాని వేడుకుంటున్నారు.

# విద్యారంగాని భ్రష్టు పాటిస్తున్న పాలకులు

## టీ.యన్.యస్. ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు

**ఇల్లందు, జూలై 05 (మనం న్యూస్):** స్కూల్ ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తున్నా ఇంకా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు అందలేదని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు,



టిఎన్ఎస్ఎఫ్ పుట్టిన దక్షిణ దాసరి గోపాలకృష్ణ వారు తెలియజేశారు. బుధవారం ఇల్లందు ఎం ఇ ఓ కు ప్రస్తుతం స్కూల్లో ఉన్న సమస్యలపై వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందు పట్టణ, మండలంలోని పలు పాఠశాలలు విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నామన్నారు. పాఠశాలు ప్రారంభంఐ 20రోజులు గడుస్తున్నా ఇంకా విద్యార్థులకు పూర్తి స్థాయి పాఠ్యపుస్తకాలు అందలేదు అని, గత సంవత్సరాా చదువు పూర్తి చేసుకున్న విద్యార్థుల పుస్తకాలను తీసుకొని ఇప్పుడు విద్యార్థులకు ఇచ్చి పాఠాలు చెపుతున్న పరిస్థితి ఏర్పడింది ఇది ప్రభుత్వ దావర్భాగ్య పరిస్థితి అని వారు విమర్శించారు, స్కూల్ యూనిఫామ్స్ కూడా ఒక్కటే జాత ఇచ్చారు అని, వర్షానికి బిల్డింగ్ లు కురుస్తున్నాయి అని, ముఖ్యంగా చాలా పాఠశాలలో పూర్తి స్థాయి ఉపాధ్యాయులు లేరనిఅలాగే, కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఎం. ఇ. ఓ లను ,డి.ఇ. ఓ లను నియమించలేదు అని ప్రభుత్వ పాఠశాలలో పై ప్రభుత్వంకు ఎందుకు ఇంత సవితి తల్లీ ప్రేమను చూపిస్తుంది అని ఇలా అరకొరక వసతులతో విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రభుత్వని ప్రశ్నిచ్చారు ఇకనైనా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అని వసతులు లేని పక్షంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తాం రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పట్టణ నాయకులు వాసం వినీత్ పాల్గొన్నారు.

# బీదల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్

## బానోత్ విజయలక్ష్మి కిషన్ నాయక్

**ఇల్లందు జూలై 05 (మనం న్యూస్):** బీదల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఇల్లందు కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి కిషన్ నాయక్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని



సత్యనారాయణపురం ఇందిరానగర్ లతోపాటు బయ్యారం మండలంలోని ఎస్సీ కాలనీ ఇందిరా కాలనీ బాలాజీ పేట సత్యనారాయణపురం లతోపాటు పలు గ్రామాలలో పర్యటించారు. ఆయా ప్రాంతాలలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలాజీ పేటలో వీరికి స్వాగతం పలికిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో గ్రామ పెద్దలు పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మీరందరూ సహకరిస్తే ఇందిరమ్మ రాజ్యం త్వరలో వస్తుందని మన కలల సహకారం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడి శ్రీనివాస్, కోక్య దామోదర్ రెడ్డి కిషన్ నాయక్ పంతులు నాయక్ రవి ఆయా గ్రామాల గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉ.పా.చట్టాలను రద్దు చేయాలి

## అరుణోదయ నాగన్న

**ఇల్లందు, జూలై 5(మనం న్యూస్) :** ప్రశ్నించే గొంతుకలను నిర్బంధించే చట్టాలను నిషేధించాలని, మేధావులను నిర్బంధించె ప్రభుత్వ విధానాలను నిలిపివేయ్యాలని అరుణోదయ సాంస్కృతిక



సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పరకాల నాగన్న, ప్రధాన కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం ఇల్లందు పట్టణంలో నాగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అరుణోదయ నాగన్న, దాసు. మాట్లాడుతూ ప్రజాస్వామిక భారతదేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, కవులు,కళాకారులు, జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు పెరిగాయన్నారు. జర్నలిస్టు తులసి చందు పై మతోన్మాద పాసిస్టు బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తుంన్నామని వారు తెలిపారు. అర్హులందరికీ పోడు భూములకు పట్టాలు కెసిఆర్ ప్రభుత్వం ఇవ్వాలని, కేవలం 4 లక్షల 50వేల మందికే పోడు పట్టాలు ఇచ్చి , చేతులు దులుపుకునే ప్రయత్నం సరికాదని తెలిపారు. అనేక సంవత్సరాలుగా భూమిపై ఆధారపడి జీవిస్తున్న అర్హులందరికీ పట్టాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులకు, రాష్ట్రంలో ఉన్న జానపద కళాకారులకు నెలకు 5వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి, అబ్దుల్, సహాయ కార్యదర్శులు సైదులు,చిరంజీవి, నాయకులు బొగ్గారపు వెంకన్నశ్రీకాంత్, కిషన్ నాయక్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బోధనతో ప్రతిభావంతులుగా విద్యార్థులు

## అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్





**గార్ల జులై 05(మనం న్యూస్):** ఉత్తమ బోధనతో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులతో ఆదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం గార్ల లోని బంజారా సేవాసమితి రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల బోధనా తరగతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రతి ప్రతిభా పాటవాలను పరీక్షించి వారు చేసిన స్కిట్ లను చూసి మెచ్చుకున్నారు. మానసికంగా దృఢంగా ఉండేందుకు చదువుతోపాటు ఆటలు ఆడాలని, విద్యార్థులు ఏమేమి ఆటలు ఆడుతున్నారో అడిగి తెలుసుకుని ఇండోర్ గేమ్స్ కు సంబంధించిన ఆట వస్తువులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సిబ్బందితో అన్నారు. బాగా చదువుకుని ప్రయోజకులు అయి మంచి ఉద్యోగం సంపాదించెందుకు కష్టపడి చదవాలని అన్నారు.

**భోజనశాల తనిఖీ**

అనంతరం భోజనశాలను తనిఖీ చేసి , మెనూ ప్రకారం అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్, లంచ్ లను పరిశీలించారు. డార్మిమిటరీ లను పరిశీలించి టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలని, వర్షాకాలం దృష్ట్యా దోమతెరలను పెట్టించాలని, అవసమైన వెలుతురు ఉండేలా చూడాలని, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి వంట సామాను పెట్టేందుకు ర్యాకులను ఏర్పాటు చేయాలని 130 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో హాజరు రిజిష్టరును పరిశీలించారు. డిజిటల్ తరగతులను పరిశీలించి ఆన్లైన్ సిలబస్ అందుబాటులో ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాలును, విద్యార్థులు ఆడే ఆట స్థలాన్ని పరిశీలించారు.

**సీతంపేటలో నర్సరీ సందర్శన**

అనంతరం సీతంపేట గ్రామపంచాయతీ లోని నర్సరీని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. అవసరం మేరకు మొక్కలు నాటేందుకు పూల, పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లానిటేషన్ కు మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. నర్సరీ లో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయో రిజిస్టర్ తనిఖీ చేసి చూశారు. నర్సరీ యొక్క నిర్వాహణ పనితీరు బాగుందని ఈ సందర్భంగా అధికారులను అభినందించారు. ఈ సందర్శనలో ఎం.పి.డి..ఓ రవీందర్ రావు, ఎం.పి.ఓ. రజినీ, ఎ. పి.ఓ సజన్,ఇంచార్జి తహసీల్దార్ వీరన్న, బంజారా సేవాసమితి పాఠశాల ప్రిన్సిపాల్ సేనా, అకడమిక్ ఇంచార్జి రమేష్,ఉపాధ్యాయులు, వనసేవకుడు జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి..

## పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాదే అశోక్ రెడ్డి



**మరిపెడ, జూలై 5(మనం న్యూస్):** ఆల్ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ ఉప కోశాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఎస్ టి ఓ కు సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్ టి ఓ కార్యాలయం ముందు జూలై 4 5 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. న్యూ పెన్షన్ స్కీమ్ ని రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో రాజస్థాన్, చతిస్గడ్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాలలో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. గత హామీ మేరకు తెలంగాణ ఫ్రెండ్లీగవర్నమెంట్ కూడా సిపిఎస్ ను రద్దు చేసే విధంగా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలని ఆయన కోరారు. పెన్షనర్లు పొందే జీవనబృతి పెన్షనర్లకు ఆదాయపన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి3 నెలలోఒకసారి పెన్షనర్ల సంఘాలతో ముఖ్యమంత్రి పెన్షనర్ల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మరిపెడ మండల కమిటీ గౌరవఅధ్యక్షులు రామ్మూర్తి, ఉపాధ్యక్షులు నరసింహా రెడ్డి ,మదర్, వాల్యా నాయక్, ప్రధాన కార్యదర్శి గొడిశాల వీరయ్య, కోశాధికారి సిహెచ్ కొమరయ్య, జిల్లా కార్యదర్శి జి వెంకన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు, బి హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రఘువీరారెడ్డి

## – పట్టణ అధ్యక్షుడిగా తాజుద్దీన్





**మరిపెడ, జూలై5(మనం న్యూస్):** కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడిగా పెండ్లి రఘువీరా రెడ్డి, మునిసిపాలిటీ అధ్యక్షుడిగా షేక్ తాజుద్దీన్ లను నియమిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీ. మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా పెండ్లి రఘువీరా రెడ్డి, తాజుద్దీన్ మాట్లాడుతూ వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు నిర్విరామంగా కృషి చేస్తామని, పార్టీ శ్రేణులను కలుపుకుంటు ముందుకు సాగుతామన్నారు. తమరిని ప్రపోస్ చేసిన నియోజకవర్గ ఇన్చార్జి రాంచంద్రునాయక్, బలపరిచిన జిల్లా ప్రెసిడెంట్ భరత్ చందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం తమ వెంట ఉండి చేదోడు వాదోడుగా నిలుస్తున్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# వేల్పుల ప్రమీల మరణం సిపిఎంకి తీరని లోటు

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**మహబూబాబాద్, జూలై 05(మనం న్యూస్) :** వేల్పుల ప్రమీలా మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధన శ్రీనివాస్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతరావు నగర్ సిపిఎం పార్టీ శాఖ సభ్యురాలు వేల్పుల రమీల గుండెపోటుతో మంగళవారం రాత్రి మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకత్వం వెళ్లి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి ముందుగా పూలమాలలు వేసి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సుత్తి కొడవలి నక్షత్రం జెండాను కప్పి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వేల్పుల రమీల కార్మికుల కోసం కూలీల కోసం మహిళల కోసం కష్టజీవుల సమస్యల కోసం పోరాడిందని అన్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలుగా మహిళా సంఘం పట్టణ కార్యదర్శిగా పనిచేస్తూ ఒక మిలిటెంట్ నాయకురాలుగా ఎదిగిందని కొనియాడారు. ఆమె ఆశయాన్ని మనమందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య. ఆకుల రాజు. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. కుర్ర మహేష్. పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం. మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గాడి పెళ్లి ప్రమీల. పట్టణ నాయకత్వం అల్లి శ్రీనివాస్ రెడ్డి. చీపిరి యాకయ్య. రావుల రాజు. పాల బిందెల మల్లయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. బానోతు వెంకన్న. మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సుర్ణపు సావిత్ర. చాగంటి భాగ్యమ్మ. శాఖ కార్యదర్శి బేతమల్ల విజయ., వీరనేని సుధాకర్., తేలూరి వీరభద్రం, పార్టీ నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత



**మరిపెడ, జూలై 6(మనం న్యూస్):** ఇటీవల మరణించిన విశ్రాంత ఉపాధ్యాయుడు కొమ్ము నాగయ్య కుటుంబానికి పిఆర్టీయూ టిఎస్ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో కొంత విరాళాలను సేకరించి బుధవారం విరాళాలను నాగయ్య కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కొమ్ము నాగయ్య జెడ్ పి ఎస్ ఎస్ మరిపెడ పాఠశాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందడం జరిగిందని అతను తీవ్ర అనారోగ్యంతో ఇటీవల కాలంలో మరణించడంతో అతని కుటుంబానికి గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, ప్రస్తుతం మరిపెడ మండలంలో పనిచేస్తున్న పిఆర్టీయూ సభ్యుల నుంచి కొంత మేరకు విరాళాలు సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పిఆర్టీయూ నాయకులు నగేష్, వెంకన్న, ప్రేమ్ సాగర్, సురేష్, వీరన్న, సునీత,సురేష్,సోదర సంఘ భాద్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మహబూబాద్ రూరల్, జూలై 5(మనం న్యూస్):** మోట్లతండ గ్రామపంచాయతీలో పోడు భూముల పట్టాల పంపిణీ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్ సుమన్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం సీఎం కెసిఆర్ , గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ కేసీఆర్ కు రుణపడి ఉంటామని తెలిపారు. చాలాకాలం నుంచి ఫారెస్ట్ అధికారులు భూమిని సాగు చేయకుండా అడ్డుకునేవారని, అలాంటిది సీఎం కేసీఆర్ పట్టాలు ఇవ్వడం ద్వారా ఎవరి భయం లేకుండా వ్యవసాయం చేసుకుంటామని తెలిపారు. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని మోట్లతండ గ్రామస్తులు తెలిపారు.



## దమ్మున్న నాయకుడు రెడ్యానాయక్

### బ్రిడ్జి నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు పట్ల హర్షం

**మరిపెడ, జూలై5(మనం న్యూస్):**ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునే దమ్మున్న నాయకుడు డోర్నకల్ శాసనసభ సభ్యుడు ధరంసోత్ రెడ్యానాయక్ అని ఉల్లేపల్లి గ్రామ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు.ఉల్లేపల్లి గ్రామస్తుల చిరకాల స్వప్నమైన ఆకేరువాగుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయన గ్రామస్తులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు.బుదవారం ఉల్లేపల్లి గ్రామంలో రైతులు,గ్రామస్తులతో కలసి వారధి నిర్మాణం గురించి మాట్లాడారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఎనలేని కృషిచేసి బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వాన్ని ఒప్పించారన్నారు.గత నెల 21న పల్లెపల్లేకు రెడ్యానాయక్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను ఆకేరువాగుపై ఉల్లేపల్లి,మన్నేగుడెం గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం గురించి గ్రామస్తులతో కలిసి అడిగామన్నారు.ఆరోజు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పక్షం రోజులు కూడా గడవకముందే బ్రిడ్జిని మంజూరీ చేయించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని పొగిడారు. జనాలకు ఇచ్చిన హామీలను నిలుపుకునే నాయకుల్లో రెడ్యా ముందుంటాడని ప్రశంసించారు. బ్రిడ్జి నిర్మాణానికి 15కోట్లు మంజూరీ అయినట్టు ఎమ్మెల్యే స్పష్టం చేశారని సర్పంచ్ తెలిపారు.వంతెన లేకపోవడంతో అర కిలోమీటరు దూరంలోని పంటపొలాలకు వెళ్లేందుకు 30 కిలోమీటర్లు తిరిగి రావాల్సిన దుస్తితి ఉందన్నారు.బ్రిడ్జి నిర్మాణం అయితే రైతులకు,గ్రామస్తులకు దూరబారం తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో మోర వీరన్న,రాచమల్లు సత్యనారాయణ,కుడితెట్టి వెంకట మల్లు, మోర వెంకన్న,రాజబాబు,నవితె వెంకన్న,బొడ్డు వీరన్న, పుట్టలయ్య, గురుబాబు, భిక్షం, ఉల్లోజు ఉపేందర్,వీరన్న పాల్గొన్నారు.

## వీఆర్ఏలకిచ్చిన హామీలు నెరవేర్చాలి

### వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దూగుంట్ల శ్రీనివాసరావు



**తొర్రూరు, జూలై 05 (మనం న్యూస్):** దశాబ్ది ఉత్సవాల అనంతరం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ మాటలు నిలబెట్టుకొని వీఆర్ఏ కుటుంబాలలో వెలుగులు నింపాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దూగుంట్ల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ జేఏసీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దూగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అడగందే అమ్మయినా అన్నం పెట్టదని అంటారు కానీ మేము అడగకుండానే మాకు పే స్కేలు, వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కళ్వకుంట్ల చంద్రశేఖర రావు మా పాలిట దేవుడని అన్నారు. దశాబ్ది ఉత్సవాల అనంతరం మీ హామీలు అమలు చేస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మా హామీలను అమలు చేసి వీఆర్ఏ కుటుంబాలలో పండగ వాతావరణాన్ని కలగజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కంభంపాటి సతీష్, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గార రత్తయ్య, వీఆర్ఏ జేఏసీ మహిళా తొర్రూరు డివిజన్ అధ్యక్షురాలు శిరీష, వీఆర్ఏలు మహబూబ్ పాషా, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్టమైన కార్యాచరణతో అభివృద్ధి కార్యక్రమాల పనులను చేపట్టాలి

### అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



**మహబూబాబాద్, జూలై 05(మనం ప్రతినిధి):** వర్షాభావ పరిస్థితులపై, పారిశుద్ధ్యంపై పట్టణ ప్రాంతాల్లో సురక్షిత పనులను ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్దిష్టమైన కార్యాచరణతో అభివృద్ధి పనులను చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని చాంబర్ లో మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మునిసిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ లలో పారిశుద్ధ్యం పై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, మునిసిపాలిటీ లలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు నోటీసులు ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు మారే విధంగా చూడాలని, వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ వంటి పనులను ముందు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి శుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలని, మెయిన్ రోడ్ల నుండి వార్డు రోడ్లలో నీరు చేరకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలని, పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్, క్యాపులను పంపిణీ చేయాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్రాంతాలలో డ్రెయిన్స్ ద్వారా లోతట్టు ప్రాంతాలకు మళ్లించాలని, హాస్టళ్లలో చెత్తసేకరణకు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని స్వచ్ఛ భారత్ మిషన్ లో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఒకే చోట తెలిపే విధంగా ఒక బుక్లెట్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మునిసిపాలిటీ లలో హరిత హారం లో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి గుంతలను తీసి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని అందుబాటులో ఉన్న నర్సరీలలో మొక్కలను తయారు చేసి పెట్టుకోవాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాలలో నర్సరీలు తయారు చేసేందుకు మొక్కలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు స్థలాన్ని గుర్తించి వాటి చుట్టూ ప్లానిటేషన్ చూపించాలని, ధోబీ ఘాట్ ల స్థలాలను ఎంపిక చేయాలని, లైబ్రెరీ రీడింగ్ రూంలను, వారాంతపు సంతకు స్థలాలను గుర్తించాలన్నారు. పట్టణాలలో షాపింగ్ కాంప్లెక్స్, అపార్టుమెంట్లలో, సూపర్ మార్కెట్ లలో, సినిమా హాళ్లలో భద్రతా చర్యలు చేపట్టే విధంగా తనిఖీలు నిర్వహించాలని, పట్టణాలలో బిఆర్ఎస్ కు ధరఖాస్తు చేసుకున్నవారు, అక్రమంగా నిర్మించిన కట్టడాలను తనిఖీ చేసి నివేదికలను అందజేయాలన్నారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు కె.ప్రసన్నారాణి, కుమార్,రాజు, డి.ఈ ఉపేందర్, ఏ ఈ లు టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్, సివిల్ ఇంజనీరింగ్ అధికారులు,సానిటేషన్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలు,విద్యార్థులతో రావుల రవిచందర్ రెడ్డి 60వ జన్మదిన వేడుకలు



**కేసముద్రం, జూలై 5 (మనం న్యూస్):** బుధవారం తాళ్లపూసపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో రావుల రవిచందర్ రెడ్డి, ఆయన సతీమణి సర్పంచ్ రావుల విజిత రెడ్డి పర్యవేక్షనలో, విద్యార్థుల, ఉపాధ్యాయుల,సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. 60వ జన్మదిన సందర్భంగా ఆయన విద్యార్థులకు పదివేల సొంత ఖర్చుతో నోట్ బుక్స్, పెన్నులు, కంపాక్స్ బాక్స్, పలక, బలపాలను, బహుమతిగా అందించినాడు. ఇంటి వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు మైదాం రవి, కండె, బిక్షపతి, కందుకూరి ఉప్పలయ్య తెలిపారు. రంగాపురం,అన్నారం, కల్వల ఉమ్మడి గ్రామలవారు మండల నాయకులు శుభాకాంక్షలు తెలియజేసినారు .అనంతరం ఆశాభవన్ చిల్డ్రెన్ హోమ్ లో అనాధ పిల్లలకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసినారు.రావుల ంవిచందర్ రెడ్డి మాట్లాడుతూ 60 వ పుట్టిన రోజును అనాధ పిల్లల మరియు విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం నాకు చాలా సంతోషాన్ని కలిగిందని పుట్టినరోజు కార్యక్రమాల పేరుతో వృధా ఖర్చులు చేయకుండా పేదలకు మరియు అనాధలకు సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం వెంకటరెడ్డి కోశాధికారి కాలినాథ్ ,అడ్మినేటర్ ఏ వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు కాలేరు వెంకన్న, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, భారస నాయకులు దామరకొండ ప్రవీణ్,హరినాయక్, చిలువేరు సమ్మయ్య గౌడ్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు గొర్రె వెంకన్న,గ్రామస్తులు ఆకుల సోమయ్య, మొగులగాని సుధాకర్, బోయిని రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

## పిఆర్సి కమిటీ ని ఏర్పాటు చేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు

**ఆళ్లపల్లి, జూలై 5 (మనం న్యూస్):** పి ఆర్సి కమిటీని వెంటనే నియమించాలని మండల కేంద్రంలోని అనంతోగు ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ పి ఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఇప్పటివరకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఐ ఆర్ ను ప్రకటించాలని, గత సంవత్సరం జి పి ఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ సి చెల్లింపులు, సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్లుల చెల్లింపులు ఆగిపోయి ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలలో స్కావెంజర్స్ ను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లను సంబంధించిన ప్రక్రియను ఎన్నికలలోపు పూర్తి చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి ఉచిత వైద్యం అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు సమస్యలను ఇకనైనా ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ఆళ్లపల్లి ప్రధాన ఉపాధ్యాయులు బుక్యా వీరన్న, రామయ్య, వీరన్న, రామకృష్ణ, కే రామయ్య, మోహన్ బాబు, సత్యనారాయణ, హీర్ లాల్ వెంకటేశ్వర్లు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

